తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | సోమవారం-06-అక్టోబర్-2025 | సంపుటి:3 | సంచిక:130 | పేజీలు:8 | వెల: రూ.5 | www.telanganamuchatlu.in

# కోటా.. ఉత్కంఠ!

- స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై నేడు సుప్రీంకోర్టు విచారణ
- సుప్రీం ఏం చెబుతుందోనన్న దానిపై చర్చోపచర్చలు
- మొత్తం కోటా 50% మించకూడదని గతంలో సుప్రీం స్పష్టీకరణ
- రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోతో 42% కోటా కల్పన సాధ్యమవుతుందా? అనే సందేహం
- సీఎం రేవంత్‌తో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి పొన్నం, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ భేటీ



(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:)

స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ల అంశం రాజకీయంగా ఉత్కంఠ రేకెత్తిస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 9 జారీ చేయడం, అనంతరం స్థానిక ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ఇచ్చిన దరిమిలా హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టులోనూ జీవో కొట్టివేయాలని కోరుతూ పిటిషన్లు దాఖలైన విషయం విదితమే. కాగా వాటిపై విచారణ జరగనుండటంతో కోర్టులు ఏం చెబుతాయోనన్న చర్చ పార్టీల్లో జరుగుతోంది.
ముఖ్యంగా రిజర్వేషన్లు 50 శాతం మించకూడదంటూ గతంలో సుప్రీంకోర్టు పరిమితి విధించగా..ఇప్పుడదే సర్వోన్నత న్యాయస్థానంలో సోమవారం బీసీ రిజర్వేషన్ల సంబంధిత పిటిషన్ విచారణకు రానుండడంతో.. న్యాయస్థానం ఏం తీర్పునిస్తుంది? ఆ తీర్పు భవిష్యత్తులో రిజర్వేషన్లపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే ఆసక్తి నెలకొంది.
ఒకవేళ హైకోర్టులో కూడా కేసు ఉన్నందున తొలుత అక్కడ విచారణ కొనసాగనివ్వాలని సుప్రీంకోర్టు చెపితే ఈ నెల 8వ తేదీన విచారణ సందర్భంగా హైకోర్టులో ఏం జరుగుతుంది? బీసీలకు 42% రిజర్వేషన్ల కల్పన ఓకే అవుతుందా? అసలు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయా..? వాయిదా పడతాయా..? అనే చర్చ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో జరుగుతోంది.
బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేయాలనే పట్టుదలతో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం, అధికార కాంగ్రెస్ పార్టీ.. సుప్రీం విచారణ నేపథ్యంలో అప్రమత్తమయ్యాయి. ఆదివారం మధ్యాహ్నం దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నివాసంలో కీలక భేటీ జరిగింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ బి.మహేశ్‌కుమార్‌గౌడ్‌లు పాల్గొన్నారు. సుప్రీంకోర్టులో వాదనలకు సంబంధించిన కార్యాచరణపై సీఎం ఈ సందర్భంగా దిశానిర్దేశం చేసినట్టు సమాచారం. ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించేలా చూడాలని ఆయన సూచించినట్లు తెలిసింది.

మిగతా 2లో..



## అలా కొనసాగిస్తే.. శాశ్వతంగా కోల్పోవడానికి రెడీగా ఉండాల్సిందే : హరీష్‌రావు

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:)

పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో రిజర్వేషన్ లేకపోవడం వల్ల తెలంగాణ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న తీవ్రమైన అన్యాయంపై స్పందిస్తూ.. తక్షణ చర్యలు తీసుకోవాలనే డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్ బహిరంగ లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ఉదాసీనత, నిర్లక్ష్యం కారణంగా ఈ ఏడాది పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో తెలంగాణ విద్యార్థులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని తెలిపారు. మేనేజ్మెంట్ కోటా సీట్లలో స్థానిక రిజర్వేషన్ కల్పించకపోవడం వల్ల వందలాది తెలంగాణ విద్యార్థులు పీజీ సీట్లు కోల్పోతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మెడికల్ కళాశాలల్లో మొత్తం 1,801 పీజీ సీట్లు ఉన్నాయని.. వీటిలో 50 శాతం సీట్లు ఆల్ ఇండియా కోటా కింద వెళ్తాయని.. మిగిలిన 50 శాతం రాష్ట్ర కోటాలో ఉండే సీట్లలో 25 శాతం (సుమారు 450 సీట్లు) మేనేజ్‌మెంట్ కోటాగా ఉంటాయని తెలిపారు. అయితే.. ఈ సీట్లలో స్థానిక రిజర్వేషన్ అమలు చేయకపోవడంతో మొత్తం సీట్లు ఆల్ ఇండియా విద్యార్థులకు వెళ్లిపోతున్నాయని పేర్కొన్నారు.
పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే మేనేజ్‌మెంట్ కోటా సీట్లలో 85 శాతం స్థానిక విద్యార్థులకే రిజర్వేషన్ కల్పిస్తూ, కేవలం 15 శాతం సీట్లు మాత్రమే నాన్ లోకల్ విద్యార్థులకు కేటాయించిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆ విధానంతో ఆ రాష్ట్ర విద్యార్థులకు పీజీ సీట్లలో పెద్దఎత్తున లాభం జరుగుతున్నదని తెలిపారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో, మన రాష్ట్ర విద్యార్థుల అవకాశాలను ఇతర రాష్ట్రాల విద్యార్థులు కొల్లగొడుతున్నారని ఆరోపించారు. దీని వల్ల 450 పీజీ సీట్లు మొత్తం ఆల్ ఇండియా కోటాకు వెళ్లిపోతున్నాయని తెలిపారు. ఏపీ తరహాలో రిజర్వేషన్ కల్పిస్తే, ఈ 450 సీట్లలో 68 సీట్లు మాత్రమే ఆల్ ఇండియా కోటాకు వెళ్తాయని.. మిగిలిన 382 సీట్లు తెలంగాణ విద్యార్థులకు లభిస్తాయని.. కానీ ఈ రిజర్వేషన్ లేకుండా ప్రవేశాల ప్రక్రియ కొనసాగిస్తే, 382 పీజీ సీట్లు తెలంగాణ విద్యార్థులు శాశ్వతంగా కోల్పోవాల్సి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.



## బలగాల ఉపసంహరణకు ఇజ్రాయెల్ ఓకే.. హమాస్ అంగీకరిస్తే తక్షణమే కాల్పుల విరమణ: ట్రంప్

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:)

రెండేండ్లుగా కొనసాగుతున్న ఇజ్రాయెల్‌హమాస్ యుద్ధం ముగింపునకు మరో ముందడుగు పడింది. గాజా నుంచి బలగాలను ఉపసంహరించేందుకు ఇజ్రాయెల్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. హమాస్ కూడా దీన్ని అంగీకరిస్తే తక్షణమే కాల్పుల విరమణ అమల్లోకి వస్తుందని తెలిపారు.
రెండేండ్లుగా కొనసాగుతున్న ఇజ్రాయెల్‌హమాస్ యుద్ధం ముగింపునకు మరో ముందడుగు పడింది. గాజా నుంచి బలగాలను ఉపసంహరించేందుకు ఇజ్రాయెల్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. హమాస్ కూడా దీన్ని అంగీకరిస్తే తక్షణమే కాల్పుల విరమణ అమల్లోకి వస్తుందని తెలిపారు.
గాజాలో శాంతి స్థాపణకు ట్రంప్ ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 20 అంశాలతో కూడిన ప్రణాళికను ఇరు పక్షాల ముందు ఉంచారు. దీనికి ఇజ్రాయెల్‌తోపాటు హమాస్ కూడా అంగీకరించిన విషయం తెలిసిందే.

## బీఆర్ఎస్ పార్టీ సృష్టించినవి బాకీ కార్డులు కాదు.. జూట కార్డులు మంత్రి సీతక్క ఫైర్



(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:)

బిఆర్ఎస్ పార్టీ సృష్టించినవి బాకీ కార్డులు కాదు జూట కార్డులు అని రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఫైర్ అయ్యారు. ఆదివారం కొత్తగూడలోని పోలారం గ్రామంలో, గంగారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్థానిక ఎన్నికల పై ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ...మా ప్రభుత్వంపై అసూయతో 22 నెలల్లోనే బాకీ కార్డులు సృష్టించేంతగా వారిని కాల్చేస్తున్నది అని పదేండ్ల పాలనలో ఇంటికో ఉద్యోగం చెబితే ఇచ్చారా..? దళిత ముఖ్యమంత్రి చెబితే చేసారా..? మూడు ఎకరాల భూమి చెబితే ఇచ్చారా..? డబుల్ బెడ్ రూమ్ ఇచ్చారా..? ఏదీ లేదు బి ఆర్ ఎస్ పాలనలో ప్రజలు అప్పుల కుప్పలో పడ్డారు. కానీ మా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఊపిరి పీల్చేలా పని చేస్తోందని, బి ఆర్ ఎస్ జూట మాటలు... బాకీ మాటలు... ధోఖా మాటలు ప్రజలు ఎవరు నమ్మరని వారిని బండకేసి కొట్టి అధికారం ఇచ్చింది ప్రజలే ఇప్పుడు మళ్లీ వారి జూటా మాటల ఎవరు నమ్మరని, ప్రజల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు.

మిగతా 2లో..



## తుస్సుమన్న ఫ్రీ బస్సు పథకంతో దివాళా తీసిన ఆర్టీసీ: కేటీఆర్

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:)

సిటీ బస్సు చార్జీల పెంపుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. జంటనగరాల్లో బస్ చార్జీల పెంపు నిర్ణయం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకేసారి ఏకంగా రూ.10 పెంచి పేద, మధ్య తరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని సీఎం నిర్ణయించారని ధ్వజమెత్తారు. చార్జీల పెంపుతో ప్రయాణికుడిపై నెలకు రూ.500 అదనపు భారం పడుతుందని చెంపారు. బడుగు జీవులు ఎలా బతకాలో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. కనీస చార్జీపై 50 శాతం ధర పెంచడం అసమర్థ విధానాలకు నిదర్శనమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ ప్రజలపై కక్ష పెంచుకున్నారని ఎక్స్ వేదికగా మండిపడ్డారు.

## మహిళల వన్డే ప్రపంచకప్.. పాకిస్థాన్‌ను చిత్తు చేసిన భారత్



(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:)

మహిళల వన్డే ప్రపంచ కప్ 2025లో భారత్ వరుసగా రెండో విజయం సాధించింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 88 పరుగుల తేడాతో సూపర్ విక్టరీ అందుకుంది. తొలుత భారత్ 50 ఓవర్లలో 247 పరుగులకు ఆలౌటైంది. లక్ష్యఛేదనలో పాక్.. 43 ఓవర్లలో 159 పరుగులకే చేతులెత్తేసింది. సిద్రా అమీన్ (81; 106 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) చివరి వరకు పోరాడింది. నటాలియా (33), సిద్రా నవాజ్ (14) పరుగులు చేశారు. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ఒక దశలో 26 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన పాక్‌ను అమీన్, నటాలియా ఆదుకున్నారు. తర్వాత నటాలియా వెనుదిరిగినా.. అమీన్ ఒంటరి పోరాటం చేసింది. ఆఖరికి జట్టు స్కోరు 150 వద్ద ఎనిమిదో వికెట్‌గా వెనుదిరిగింది. కాసేపటికే పాక్ ఆలౌటైంది. భారత బౌలర్లలో క్రాంతి గౌడ్ 3, దీప్తి శర్మ 3, స్నేహ్ రాణా 2 వికెట్లు పడగొట్టారు. భారత బ్యాటర్లలో హర్లీన్ డియోల్ (46; 65 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్‌గా నిలిచింది.

మిగతా 2లో..

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# డేటా సెంటర్లకు ఏఐ కళ

దేశంలో హైఎండ్ కంప్యూటింగ్ సొల్యూషన్స్ (హెచ్‌సీఎస్) విభాగంలో ఓఈఎం (ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మానుఫ్యాక్చరర్) సేవలు అందించే సంస్థ నెట్‌వెబ్ టెక్నాలజీస్‌కు ఎన్విడియా నుంచి రూ,1,734 కోట్ల ఆర్డరు వచ్చింది.

ఈ2ఈ నెట్‌వర్క్స్ లిమిటెడ్ అనే మరో సంస్థకు కేంద్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ ఐటీ మంత్రిత్వ శాఖ నుంచి రూ.177 కోట్ల విలువైన జీపీయూ రిసోర్సెస్ ఆర్డరు లభించింది.

ఏఐ విభాగంలో ఎంతో వేగంగా మార్పులు చోటుచేసుకుంటున్నట్లు, ఏఐ మౌలిక వసతులు మనదేశంలో విస్తరిస్తున్నట్లు స్పష్టం చేయటానికి ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే.

మనదేశంలో ఏఐ (కృత్రిమ మేధ) కంప్యూటింగ్ సామర్థ్యం విస్తరించేందుకు, ఇండియా ఏఐ మిషన్ కింద సొంత ఏఐ సిస్టమ్స్ ఆవిష్కరించటానికి కృషి జరుగుతోంది. దీనికి ఎన్విడియా నుంచి లభించిన ఆర్డర్ ఎంతగానో దోహదపడుతుందని నెట్‌వెబ్ టెక్నాలజీస్ అంటోంది.




డేటా సెంటర్ల విస్తరణ విషయంలో విశ్లేషకుల అంచనాలు తలకిందులయ్యాయి. క్లౌడ్ సేవల మార్కెట్‌ను పరిగణనలోకి తీసుకుని ఎడ్జ్ డేటా సెంటర్లు ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తాయని అంచనా వేశారు.

చిన్న డేటా సెంటర్లను (10 మెగా వాట్ల కంటే తక్కువ సామర్థ్యం కలిగినవి) ఎడ్జ్ డేటా సెంటర్లుగా పరిగణిస్తారు. ద్వితీయ శ్రేణి నగరాలతో పాటు చిన్న పట్టణాల్లో సైతం ఎడ్జ్ డేటా సెంటర్లు వస్తాయని భావించారు. విశాఖపట్నం, విజయవాడ, వరంగల్, తిరుపతి, నిజామాబాద్, కర్నూలు వంటి నగరాల్లోనూ ఇటువంటి డేటా సెంటర్లు ఏర్పాటయ్యే రోజు ఎంతో దూరంలో లేదని అంచనా వేశారు. కానీ సాంకేతిక రంగంలో వస్తున్న అనూహ్య మార్పులతో ఈ అంచనాలు తలకిందులు అయ్యాయి. ఏఐ విస్తరణ, ఇతర సాంకేతిక ఆవిష్కరణలతో భారీస్థాయి డేటా సెంటర్లకే గిరాకీ లభిస్తోంది. దీంతో ముంబయి, హైదరాబాద్, చెన్నై నగరాల్లో ఎంటర్‌ప్రైజ్ అప్లికేషన్లు, టెక్నాలజీ కంపెనీల అవసరాలకు అనుగుణంగా భారీస్థాయి డేటా సెంటర్లు విస్తరిస్తున్నాయి.

మన దేశానికి చెందిన సంస్థలతో పాటు విదేశాలకు చెందిన టెక్ దిగ్గజాలు ఇక్కడ భారీ స్థాయిలో డేటా సెంటర్లు ఏర్పాటు చేయటానికి సిద్ధపడుతున్నాయి. విశాఖపట్నంలో గూగుల్ 6 బిలియన్ డాలర్ల పెట్టుబడితో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న విషయం విదితమే. ఈ విభాగంలో ఇతర సంస్థలను సైతం ఆకర్షించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. క్లౌడ్, ఏఐ మౌలిక వసతుల కోసం 3 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ కొంతకాలం క్రితం వెల్లడించింది.

'చాట్‌జీపీటీ'ని రూపొందించిన ఓపెన్‌ఏఐ అనే సంస్థ మన దేశంలో 1 గిగావాట్ సామర్థ్యం కల అతిపెద్ద ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఇటీవల ప్రకటించింది. తెలంగాణలోని హైదరాబాద్‌లో ఈ కేంద్రం రావొచ్చని అంచనా. ఇక్కడ కాకుండా గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడులకూ ఈ అవకాశం ఉంది. చాట్‌జీపీటీని అత్యధికంగా వినియోగిస్తున్న దేశాల్లో మన దేశం రెండో స్థానంలో ఉంది. దీనికోసం ఎంతో పెద్ద డేటాను ప్రాసెస్ చేయాల్సి ఉంటుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఇక్కడ డేటా సెంటర్ నెలకొల్పటానికి ఓపెన్‌ఏఐ సిద్ధమైంది. దాదాపు 1.2 బిలియన్ డాలర్లతో ఇండియా ఏఐ మిషన్‌ను కేంద్రం ప్రకటించింది. ఈ పరిణామాలతో మనదేశంలో డేటా సెంటర్ల రంగం ఎంతో వేగవంతమైన అభివృద్ధి నమోదు చేస్తుందని స్పష్టమవుతోంది.

ఏఐ, క్లౌడ్, డిజిటల్ కనెక్టివిటీ వల్ల డేటా సెంటర్ల పరిశ్రమ అనూహ్య వృద్ధి బాటలో ముందుకు సాగుతోందని నెక్స్‌ట్రా సీఈఓ ఆశిష్ అరోరా అంటున్నారు. భారీ స్థాయి డేటా సెంటర్ల ఏర్పాటుతో మెట్రో నగరాల్లో వాణిజ్య స్థిరాస్తికి గిరాకీ పెరుగుతోంది. డేటా సెంటర్లకు అనువుగా భవనాలను నిర్మించి లీజుకు ఇచ్చే అవకాశాలు రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ సంస్థలకు లభిస్తున్నాయి

# కోటా.. ఉత్కంఠ!

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వేషన్ల పరిమితి విషయంలో గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను ప్రభుత్వం అనుసరించిందనే విషయంతో పాటు రిజర్వేషన్లకు సంబంధించి రాష్ట్రపతి, గవర్నర్‌కు పంపిన ఆర్డినెన్సు, బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వ ఆలోచనకు రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీ సాక్షిగా మద్దతిచ్చాయని, ఈ విషయంలో రాజకీయ ఏకాభిప్రాయం ఉందనే విషయాన్ని స్పష్టంగా సుప్రీం దృష్టికి తీసుకెళ్లాలని చెప్పినట్టు తెలిసింది. మరోవైపు సుప్రీంకోర్టులో ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించనున్న సీనియర్ న్యాయవాదులు అభిషేక్ మను సంఘ్వీ, సిద్ధార్థ దవేలతో కూడా ముఖ్యమంత్రి ఫోన్‌లో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు హైకోర్టు గడువు విధించడాన్ని, ఇతర అంశాలను ఆయన వివరించినట్లు తెలిసింది.

ఈ సమావేశం అనంతరం ప్రజాభవన్‌లో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, మహేశ్‌గౌడ్‌తో పాటు మంత్రి వాకిటి శ్రీహరి సమావేశమయ్యారు. పార్టీ పరంగా ఏం చేయాలన్న దానిపై చర్చించారు. సుప్రీంకోర్టులో తమ వాదనలు కూడా గట్టిగా వినిపించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఢిల్లీలో సమన్వయం చేసుకునే బాధ్యతలను డిప్యూటీ సీఎంకు అప్పగించారు. ఈ నేపథ్యంలో ఆయనతో పాటు ఇద్దరు మంత్రులు ఆదివారం రాత్రికే హస్తినకు చేరుకున్నారు.

సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైన వెంటనే ఢిల్లీకి చేరుకున్న బీసీ సంక్షేమ శాఖకు చెందిన అధికారుల బృందంతో కలిసి న్యాయవాదులతో కూలకషంగా చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను సవాల్ చేస్తూ వంగా గోపాల్‌రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ నెల 4న ఆయన ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సోమవారం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరపనుంది.

బీసీల రిజర్వేషన్లపై హైదరాబాద్ వేదికగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. అధికార కాంగ్రెస్‌తో పాటు బీఆర్ఎస్, బీజేపీ, ప్రజా సంఘాల ప్రతినిధులు హాజరై బీసీల రిజర్వేషన్లకు మరోమారు మద్దతు ప్రకటించారు. బీసీలకు రిజర్వేషన్ల కల్పనను వ్యతిరేకిస్తూ హైకోర్టులో దాఖలైన పిటిషన్‌లో ఇంప్లీడ్ కావాలని ఇప్పటికే నిర్ణయించిన బీసీ సంఘాలు.. సుప్రీం కోర్టులో జరిగే విచారణకు కూడా హాజరు కానున్నాయి.

మరోవైపు బీసీల రిజర్వేషన్లను అడ్డుకుంటే రాష్ట్రంలో అగ్గిరాజేస్తామని ఆ సంఘాలు హెచ్చరిస్తున్నాయి. తమకు అందివచ్చిన రిజర్వేషన్లను అడ్డుకుంటే సహించేది లేదని, ఈ నెల 7వ తేదీన పూలే విగ్రహాల వద్ద నిరసనలు తెలియజేస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఇలావుండగా సుప్రీంకోర్టు తీర్పును బట్టి కార్యాచరణ రూపొందించుకునేందుకు బీసీ సంఘాల జేఏసీ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సమావేశం కావాలని నిర్ణయించింది.

కోర్టులు ఇచ్చే తీర్పులకు అనుగుణంగా రాజకీయంగా ఎలా ముందుకెళ్లాలనే కార్యాచరణ రూపొందించుకునేందుకు బీఆర్ఎస్, బీజేపీలు సిద్ధమవుతున్నాయి. ఒకవేళ బీసీ రిజర్వేషన్లను సాధించలేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వంపై మూకుమ్మడి దాడికి ప్రణాళిక రూపొందించుకుంటున్నాయి. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న ఆశావహుల్లో కూడా టెన్షన్ నెలకొంది.

ఇంకోవైపు కోర్టుల తీర్పుల అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఎలా ముందుకెళ్లాలన్న దానిపై ఎన్నికల సంఘం కూడా ఇప్పటికే కార్యాచరణ రూపొందించుకోవడం గమనార్హం. మొత్తం మీద స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయంలో సోమవారం సుప్రీంకోర్టు విచారణ అనంతరం స్పష్టత వస్తుందా? ఈ నెల 8న హైకోర్టు విచారణ వరకు వేచి ఉండాల్సి వస్తుందా? అనే దానిపై సందిగ్ధత నెలకొంది.

ఢిల్లీ వెళ్లడానికి ముందు శంషాబాద్ విమానాశ్రయంలో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నాలను విరమించుకోవాలని కోరారు. సుప్రీంకోర్టు కేసులో రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు కూడా ఇంప్లీడ్ కావాలని, అసెంబ్లీలో చెప్పిన అభిప్రాయాలను కోర్టుకు వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు. తాము కూడా అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో రిజర్వేషన్ల పెంపు బిల్లును ఆమోదించిందన్న విషయాన్ని కోర్టుకు తెలియజేస్తామని చెప్పారు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని అన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ సృష్టించినవి బాకీ కార్డులు కాదు.. జూట కార్డులు మంత్రి సీతక్క ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% కల్పించకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డు పడుతోందని కామారెడ్డి వేదికగా ఇచ్చిన కుల గణన హామీని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేశామన్న సీతక్క స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పనలో దేశానికే తెలంగాణ ఆదర్శం గా నిలిచిందన్నారు. కానీ, బీసీలకు రిజర్వేషన్ కల్పించకుండా బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని, పెట్టుబడి సహాయానికి రైతులకు రైతు భరోసా అందించిందని, గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం లతోపాటు వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందని తెలిపారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు గ్రామాల అభివృద్ధికి, పేదల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని, ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పనిచేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

అనంతరం వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మంత్రి సీతక్క చేతులమీదుగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి, ఉపాధ్యక్షులు కర్ర జనార్ధన్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీను, మాజీ ఎంపీపీ విజయ రూప్సింగ్, సరోజన జగ్గారావు, మాజీ జడ్పీటీసీ పుల్సామ్ పుష్పలత, శ్రీనివాస్, ఈసం రామ సురేష్, మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్, మండలాల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా మండల, గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల వన్డే ప్రపంచకప్.. పాకిస్థాన్‌ను చిత్తు చేసిన భారత్

(మొదటి పేజీ తరువాయి)




ఆఖర్లో రిచా ఘోష్ (35*; 20 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరుపులు మెరిపించింది. జెమీమా రోడ్రిగ్స్ (32), ప్రతీకా రావల్ (31), దీప్తి శర్మ (25), స్మృతి మంధాన (23), స్నేహ్ రాణా (20), హర్మన్‌ప్రీత్ కౌర్ (19) రన్స్ చేశారు. ఓపెనర్లు ప్రతీకా, మంధాన తొలి వికెట్‌కు 48 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అయితే, వీరిద్దరూ స్వల్ప వ్యవధిలో పెవిలియన్ చేరారు. నిలకడగా ఆడిన హర్మన్‌ప్రీత్ జట్టు స్కోరు 106 వద్ద మూడో వికెట్‌గా వెనుదిరిగింది. ఈ దశలో హర్లీన్, జెమీమా జట్టును ముందుకు నడిపించారు. అర్ధ శతకానికి చేరువైన డియోల్‌ను షమీమ్ వెనక్కి పంపడంతో 45 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కాసేపటికే రోడ్రిగ్స్ కూడా ఔటైపోవడంతో భారత్ ఇబ్బందుల్లో పడింది. తర్వాత వచ్చిన స్నేహ్ రాణా, దీప్తి శర్మ నిలకడగా ఆడినా చివరి వరకు క్రీజులో నిలదొక్కుకోలేకపోయారు. ఆఖర్లో రిచా ఘోష్ మెరుపులతో భారత్ మంచి స్కోరే సాధించింది. పాక్ బౌలర్లలో డయానా బేగ్ 4, ఫాతిమా సనా 2, సాదియా ఇక్బాల్ 2, రమీన్ షమీమ్, నష్రా సంధు ఒక్కో వికెట్ తీశారు.

# రిజర్వేషన్లను వ్యతిరేకిస్తే.. గుణపాఠం చెబుతాం: బీసీ అఖిలపక్ష నాయకులు

తెలంగాణ బీసీ సంక్షేమ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి వాకిటి శ్రీహరి, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్, నేరెళ్ళ ఆంజనేయులు, మండల ప్రతి పక్ష పార్టీ నాయకుడు మాజీ స్పీకర్ మధుసూదన్ చారి, పార్లమెంట్ సభ్యులు రవిచంద్ర, శాసనమండలి సభ్యులు కొమరయ్య, ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు వి. హనుమంత రావు, మాజీ శాసనసభ్యులు పుట్ట మధు, బొల్లా మల్లయ్య, ఆనంద భాస్కర్, పన్నాల శ్రీరాములు, చెరుకు సుధాకర్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు సుప్రీంకోర్టు , హైకోర్టుల్లో వేసిన కేసులను ఎదుర్కోవడానికి ప్రముఖ అడ్వకేట్లను నియమించాలని చెప్పారు. హైకోర్టులో వెంటనే కేసులు వేయాలని, సుప్రీంకోర్టులో వేసిన కేసుల్లో అన్ని రాజకీయ పార్టీలు ఇంప్లీడు కేసులు వేయాలన్నారు. "ఎన్నో పోరాటాలు, ఉద్యమాల తర్వాత 42 శాతం రిజర్వేషన్లు సాధించాం. 50 శాతం సీలింగ్ ఉందని రిజర్వేషన్లు గిట్టని కొందరు



ప్రజల్లో దుష్ప్రచారం చేస్తున్నారు. బీసీ ప్రజలకు న్యాయమైన వాటా వస్తుందంటే కొందరు కోర్టుకు పోయి అడ్డుకోవడానికి కుట్రలు చేస్తున్నారు. అగ్రకులాలకు లేని 50 శాతం సీలింగ్, బీసీలకు ఎందుకు?. బీసీలు పోరాడి సాధించుకున్న రిజర్వేషన్‌ను వ్యతిరేకిస్తే తగిన గుణపాఠం నేర్పుతాం. అనవసరంగా రిజర్వేషన్లను వ్యతిరేకించి గ్రామాల్లో శాంతియుత వాతావరణం చెడగొట్టొద్దు. అగ్రకులాల జనాభా 6 శాతం ఉంటే 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. బీసీలకు ఇంకా అన్యాయం జరుగుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. దీనిని కూడా ఓర్వకపోతే సహించం." అని హెచ్చరించారు.

# నిపుణులు దొరకరేమో!

హెచ్ 1బీ కొత్త వీసాలకు లక్ష డాలర్ల ఫీజును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం ఆ దేశంలోని చిప్ తయారీ, సాఫ్ట్‌వేర్ కంపెనీలతో పాటు పలు రంగాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. కొత్త విధానం వల్ల నిపుణులైన విదేశీయులను నియమించుకోవడం కష్టమవుతుందని.. కీలక ఉద్యోగాలు ఖాళీగా ఉండిపోతాయనే సందేహాన్ని వ్యక్తం చేస్తూ డజనుకు పైగా పరిశ్రమ సంఘాలు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకే లేఖ రాశాయి. ఈ పారిశ్రామిక సంఘాల్లో చిప్ తయారీ కంపెనీలు, సాఫ్ట్‌వేర్ సంస్థలు, రిటెయిలర్లు.. ఇలా పలు రంగాలకు చెందినవి ఉన్నాయి. హెచ్ 1బీ వీసా కొత్త విధానంతో అమెరికా ఆర్థిక వ్యవస్థకే ఇబ్బంది కలుగుతుందని లేఖలో ఇవి పేర్కొన్నాయి. అందువల్ల హెచ్ 1బీ వీసా ప్రోగ్రామ్‌లో సంస్కరణలు తెచ్చేందుకు పరిశ్రమతో కలిసి ప్రభుత్వం పనిచేయాలని కోరాయి. నియామకాలు, శిక్షణ, నైపుణ్యం ఉన్న




వారిని అట్టేపెట్టి ఉంచుకోవడంలో అమెరికా కంపెనీలకు సవాళ్లు ఎదురుకాకుండా చూడాలని అభ్యర్థించాయి. అమెరికాకు పెట్టుబడులను రప్పించడంలో ట్రంప్ చేస్తున్న కృషిని ప్రశంసిస్తూనే, కంపెనీలకు కష్టాలు రాకుండా చూడాలని వివరించాయి. లేఖ రాసిన సంఘాల్లో బిజినెస్ సాఫ్ట్‌వేర్ అలయన్స్, సెమీకండక్టర్ పరిశ్రమకు చెందిన సెమీ, నేషనల్ రిటెయిల్ ఫెడరేషన్, ఎంటర్‌టైన్‌మెంట్ సాఫ్ట్‌వేర్ అసోసియేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇండస్ట్రీ కౌన్సిల్ వంటివి ఉన్నాయని ఒక ఆంగ్ల వార్తా సంస్థ తెలిపింది. అమెరికా అధ్యక్షుడికి పరిశ్రమ సంఘాలు ఇలా లేఖ రాయడం అరుదైన అంశం. హెచ్ 1బీ వీసా కొత్త విధానాన్ని వైట్‌హౌస్ ప్రతినిధి ఒకరు వెనకేసుకొచ్చారు. అమెరికా కంపెనీలకు ఇది ఉపయోగకరమేనని, మోసపూరిత ధోరణుల నుంచి కంపెనీలు బయటపడతాయని పేర్కొన్నారు. పాత వీసా విధానాల వల్ల అమెరికా ప్రజలు కంపెనీలపై ప్రతికూల ప్రభావం పడిందని వైట్‌హౌస్ ప్రతినిధి కుష్ దేశాయ్ వివరించారు.

హెచ్ 1బీ కొత్త వీసా ఛార్జీ భారీగా పెంచడం వల్ల టెక్నాలజీ నుంచి ఆరోగ్య సంరక్షణ వరకు వివిధ రంగాలపై ఆర్థిక భారం అధికమవుతుంది. మైక్రోసాఫ్ట్, అమెజాన్, వాల్‌మార్ట్ వంటివీ స్కిల్డ్ వర్కర్ ప్రోగ్రామ్‌పైనే ఆధారపడి ఉన్నాయి. ఈ ప్రోగ్రామ్‌లో మార్పు వల్ల, ఉద్యోగ నియామకాలకు విఘాతం కలుగుతుంది. ఏఐ (కృత్రిమమేధ), బయోమెడికల్ ఇంజినీరింగ్ వంటి కొత్త తరం రంగాల్లో అత్యున్నత నైపుణ్యం ఉన్న సిబ్బంది అవసరమని సంఘాలు పేర్కొన్నాయి. ఏఐలో అమెరికా ముందుండాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఇది ఇబ్బందేనని తెలిపాయి.





# ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 5, తెలంగాణ ముచ్చట్లు;**

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం ఖమ్మం జిల్లాలో పలు నియోజకవర్గాల్లో పర్యటించారు. పాలేరు, ఖమ్మం, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాల్లో జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కూసుమంచి మండలం రాజుపేట గ్రామంలో కొర్ర రమేష్ నివాసంలో నూతన గృహప్రవేశ వేడుకకు హాజరై దంపతులకు అభినందనలు తెలిపారు. అనంతరం ఖమ్మం నగరంలోని గుర్రం జగన్మోహన్‌రావు ఫంక్షన్‌హాల్‌లో 60వ డివిజన్ కార్పొరేటర్ బద్దె నిరంజన్ కుమారుని పంచెకట్టు వేడుక, అలాగే ఎస్.ఆర్. కన్వెన్షన్‌లో కాంగ్రెస్ నాయకుడు భీమనాధుల అశోక్‌రెడ్డి కుమార్తె ఓణీల అలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. మధిర మండలం ఆత్కూరు గ్రామంలో కంభంపాటి సురేష్ రిసెప్షన్‌కు హాజరైన మంత్రి నూతన దంపతులకు ఆశీర్వాదాలు అందజేశారు. ఇల్లూరులో ఇటీవల వివాహం చేసుకున్న కోట రామారావు కుమారుడు, కోడలిని ఆశీర్వదించారు. మర్లపాడు గ్రామంలో అనారోగ్యంతో మరణించిన యువకుడు లక్ష్మా రెడ్డి కుటుంబాన్ని మంత్రి పరామర్శించి సానుభూతిని తెలిపారు.
వేంసూరు మండలం అడసర్లపాడు గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు అట్లూరి సత్యనారాయణరెడ్డి నిర్వహించిన చండీహోమంలో పాల్గొని పూజలు చేశారు. కుంచపర్తి గ్రామంలో కుక్కపల్లి రామకృష్ణ కుమారుడు, కోడలిని ఆశీర్వదించిన మంత్రి, శంభునిగూడెం గ్రామంలో అర్వపల్లి నరసింహారావు కుమారుని రిసెప్షన్‌లో పాల్గొన్నారు.

# ఆధునిక కంటి, దంత వైద్య సేవలతో కార్నిల్ డెంట్ ఆసుపత్రి ప్రారంభం

**కార్పొరేటర్ ప్రభుదాస్**

**కాప్రా, అక్టోబర్ 5 (తెలంగాణ ముచ్చట్లు):**

మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్ ఫేజ్ 2 కమాన్ ఎదురుగా కార్నిల్ డెంట్ (అశోక ఎంపైర్ హాస్పిటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (గ్రూప్) కళ్ళు మరియు దంతాల ఆసుపత్రి ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ శనివారం ఉదయం ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ — "మీర్పేట్ హెచ్ బి కాలనీ పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఈ ఆసుపత్రి ప్రధాన పాత్ర పోషిస్తుందని నమ్ముతున్నాను. కంటి మరియు దంత సంబంధిత వ్యాధులకు సమగ్ర వైద్యం అందించే ఈ ఆసుపత్రి, ప్రజలకు ఆర్థిక పరంగా కూడా సౌకర్యవంతంగా ఉంటుంది" అని తెలిపారు.అశోక ఎంపైర్ హాస్పిటల్స్ గ్రూప్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆధునిక యంత్రాలు, నిపుణులైన వైద్యుల బృందంతో ఈ సెంటర్ ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో సేవలు అందించనున్నామని తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉల్లెం బాలరాజు, శేఖర్ గౌడ్, దండెం నరేందర్, యువ నాయకులు,



మహిళా ప్రతినిధులు, కాలనీ నివాసితులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపులో స్వీట్లు పంపిణీ చేసి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

# స్ఫూర్తి ప్రదాత కామ్రేడ్ పి. జయప్రకాశ్ స్మరణ సభ

**ఏ.ఎస్.రావు నగర్, అక్టోబర్ 5 (తెలంగాణ ముచ్చట్లు):**

ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లో ఈసీఐఎల్ రిటైర్డ్ ఎంప్లాయీ, రచయిత, కార్మిక నాయకుడు, సిపిఎం పార్టీ నిబద్ధ సభ్యుడు కామ్రేడ్ పి. జయప్రకాశ్ సంతాప సభను ఆదివారం కమలానగర్ సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు.సభకు సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జి. శ్రీనివాసులు అధ్యక్షత వహించగా, ప్రధాన వక్తలుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.డి. అబ్బాస్, జిల్లా కార్యదర్శి పి. సత్యం, నాయకులు కోమటి రవి, జి. యాదగిరిరావు, శ్రీమన్నారాయణ, పి.బీ. చారి, కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా




ఎం.డి. అబ్బాస్ మాట్లాడుతూ "జయప్రకాశ్ జీవితం కార్మికుల హక్కుల కోసం అంకితమై ఉంది. ఆయన ఈసీఐఎల్‌లో పనిచేస్తూ ప్రతి రోజు కార్మిక సమస్యలను వెలుగులోకి తెచ్చేవారు. అప్పటి రోజుల్లో సైక్లోస్టైల్ పద్ధతిలో ప్రకటనలు ముద్రించి కార్మికులకు చైతన్యాన్ని కలిగించేవారు" అని గుర్తు చేశారు.అలాగే ఆయన సామాజిక, రాజకీయ అంశాలపై 100కు పైగా వ్యాసాలు రాశారని — ఈనాడు, ఆంధ్రజ్యోతి, నవతెలంగాణ, సాక్షి పత్రికల్లో ప్రచురితమయ్యాయని తెలిపారు. అవి చైతన్యపూరితమైన రచనలు కావడంతో అనేక మందికి స్ఫూర్తిగా నిలిచాయని అన్నారు.వక్తలు మాట్లాడుతూ "జయప్రకాశ్ నిజమైన కమ్యూనిస్టు నాయకుడు. ఆయన ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జయప్రకాశ్ కుమార్తె ప్రీతి, అల్లుడు కేదార్, నాయకులు జే. చంద్రశేఖర్, జె. రఘవరావు, పి. గణేష్, యం. శంకర్, యం. చంద్రశేఖర్, హరిప్రసాద్, శివన్నారాయణ, సోమయ్య చారి, భాస్కర్, నరసింహ, జీవి రావు తదితరులు పాల్గొన్నారు.

# 191వ జ్ఞానమాల కార్యక్రమం

**ముఖ్య అతిథిగా డాక్టర్ రాంబాబు**

**కీసర, అక్టోబర్ 5 (తెలంగాణ ముచ్చట్లు):**

కీసర మండలం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటలకు 191వ వారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ సమన్వయంతో కార్యక్రమం సజావుగా జరిగింది.ముఖ్య అతిథిగా కీసర గ్రామానికి చెందిన డాక్టర్ రాంబాబు హాజరై మాట్లాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు సమాజ అభివృద్ధికి దారితీయాలని, యువత ఆ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. ప్రపంచంలోనే గొప్ప మేధావిగా నిలిచిన అంబేద్కర్ స్ఫూర్తి అందరికి దిశానిర్దేశం చేయాలని అన్నారు. విద్యార్థులు తప్పు దారుల్లో కాకుండా క్రీడా రంగం, విద్యారంగాల్లో రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు బక్కని కుమార్, మాజీ వార్డ్ సభ్యులు శీలం శ్రీనివాస్, తుడుం శంకరయ్య, కుంటోళ్ళ సత్యనారాయణ, బంటు శ్రీనివాస్, తుడుం ఆగమయ్య, కుంటోళ్ళ ఆంజనేయులు, రాగుల రమేష్ ముదిరాజ్, పూంద్రు కిష్టయ్య, రిపోర్టర్ తుడుం బాలకృష్ణ, పండుగ రాజలింగం ముదిరాజ్, ఎర్ర సాయిలు, కిరణ్, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి నిమజ్జనాల్లో పాల్గొన్న గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్

**ఉప్పల్, అక్టోబర్ 5 (తెలంగాణ ముచ్చట్లు)**

శ్రీ దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల అనంతరం ఉప్పల్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో ఘనంగా నిర్వహించిన అమ్మవారి నిమజ్జన కార్యక్రమాల్లో గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొన్నారు. భక్తులతో కలిసి అమ్మవారికి పూజలు చేసి, నిమజ్జన శోభాయాత్రలో భాగమయ్యారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ — "నవరాత్రులు భక్తి, శక్తి, సానుకూలతకు ప్రతీక. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు.ఈకార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా మండలి సభ్యులు, యువకులు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహంగా నిమజ్జనోత్సవాలను నిర్వహించారు.





# ఖమ్మంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 5, తెలంగాణ ముచ్చట్లు:**

నగరంలోని సారథి నగర్ లో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ వైభవంగా జరిగింది. ఆదివారం చెరుకూరి శ్రీకృష్ణ నివాసంలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహాపడి పూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామ స్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వాములకు చెరుకూరి శ్రీకృష్ణ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ



కార్యక్రమంలో పసుమర్తి రంగారావు, అర్వపల్లి అశోక్, కొమ్మరాజు పవన్ ,రాయపూడి రాజు, జి ఎల్ ఎన్ మూర్తి , ఎం. రంగారావు, చెరుకు లక్ష్మయ్య, గొలుసుల తిరుమలరావు గురు స్వాములు పాల్గొన్నారు.

# సినర్జీ ఉత్పత్తులతో ఫామాయిల్ మంచి దిగుబడి

- ఫామాయిల్ రైతులకు సినర్జీ ఒక భరోసా
- భూమి, పంట, తెగుళ్లకు సినర్జీ ఒక పరిష్కారం
- సినర్జి రీజనల్ మేనేజర్ యరమల వీరమోహన్ రెడ్డి

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 5 , తెలంగాణ ముచ్చట్లు;**

సినర్జీ ఉత్పత్తుల ద్వారా ఫామాయిల్ రైతులకు మంచి దిగుబడి వస్తోందని, గత 16 సంవత్సరాలుగా ఫామాయిల్ రైతులకు సినర్జి ఆత్మ విశ్వాసంతో కూడిన ఆర్థిక భరోసా కల్పిస్తూ వస్తుందని సినర్జి రీజనల్ మేనేజర్ యరమల వీరమోహన్ రెడ్డి అన్నారు. ఖమ్మం నగరంలోని స్వర్ణ భారతి కళ్యాణ మండపంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సదస్సు జరిగింది. ఈ సదస్సుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ఫామాయిల్ రైతులు పాల్గొని "సీనర్జీ క్రాప్ ప్రొటెక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్" వారి ద్వారా మంచి దిగుబడికి కావలసిన సూచనలు, సలహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ యరమల వీరమోహన్ రెడ్డి మాట్లాడుతూ... సినర్జీ గ్రూపు స్థాపించి 16 వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. దాదాపు 150 రకాల మందులు రైతుకు ఉపయోగపడే విధంగా నాణ్యతకు ఏ మాత్రం తీసిపోకుండా సహకారం అందిస్తుందన్నారు. ఫామాయిల్ పంటకు పురుగు మందులు, తెగుళ్ల మందులు, కలుపు మందులు, సూక్ష్మ పోషక పదార్థాలు, స్థూల పోషక పదార్థాలు, నేలలో వేయుటకు కావలసిన వాటర్ సొల్యూషన్స్ తో పంటకు ఏ తెగులు వచ్చిన మందులు ఉన్నాయని,




రైతులకు నమ్మకమైన సర్వీస్ అందిస్తామని తెలిపారు. భూమి ఆరోగ్యంగా ఉండాలంటే భూమిలోపల సూక్ష్మ జీవులు పుష్కలంగా ఉండాలని, అవి ఉండాలంటే సముద్రపు నాచుతో తయారైన సి వీడ్ గ్రాన్యూల్స్ సిన్ జైమ్ వాడాలని, వామ్ టెక్నాలజీతో తయారైన మనిగోల్డ్ వాడాలని తెలిపారు. అదేవిధంగా పంటలు ఆరోగ్యంగా ఉండాలంటే మైక్రో న్యూట్రిఎంట్ వాడే ఆవశ్యకత ఉందని ముఖ్యంగా ఎఫ్ 7, ఎఫ్6, ఎఫ్4 తప్పనిసరిగా పంట కీలక దశలలో వాడాలని నొక్కి చెప్పారు. సినర్జీ కంపెనీ రైతుల సంక్షేమం పరమావధిగా భావించి రైతు సదస్సులలో రైతులకు తెలియజేస్తున్నామని అన్నారు. సినర్జి క్వాలిటీ కి ప్రాధాన్యతనిస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సినర్జీ డెవలప్మెంట్ మేనేజర్ కట్ట వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ ఏరియా మేనేజర్ అభిమల్ల నాగేశ్వరరావు, సేల్స్ ఆఫీసర్స్ ఎస్.కె నాగుల్ మీరా, జి. ప్రతాప్, టి. సంతోష్, డి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బోస్టన్ మారథాన్ అర్హత సాధించిన నాగభూషణం రావును సత్కరించిన

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**మల్లాపూర్, అక్టోబర్ 5 (తెలంగాణ ముచ్చట్లు):**

ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ వాసి చాలమలశెట్టి నాగభూషణం రావు 74 ఏళ్ల వయసులో అమెరికా బోస్టన్‌లో జరగనున్న 130వ అంతర్జాతీయ బోస్టన్ మారథాన్ రేసుకు అర్హత సాధించడం గర్వకారణమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌తో కలిసి నాగభూషణం రావును శాలువాతో సత్కరించారు .ఎమ్మెల్యేమాట్లాడుతూ "వృద్ధాప్యంలో కూడా అంతర్జాతీయ మారథాన్‌కి అర్హత సాధించడం యువతకు స్ఫూర్తి దాయకం. ఆయన క్రమశిక్షణ, శారీరక సామర్థ్యం, పట్టుదల ప్రతి ఒక్కరికీ ఆదర్శం. యువత ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి, సమాజానికి ఆదర్శంగా నిలవాలి" అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం తరఫున మరిన్ని మారథాన్ పోటీల్లో పాల్గొని దేశానికి కీర్తి తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో మహేందర్ రెడ్డి, చిగుళ్ల శ్రీనివాస్, తండా వాసు గౌడ్, కుంటి కృష్ణ, ధర్మారెడ్డి, అల్లాడి కృష్ణ యాదవ్, యాకుబ్ రెడ్డి, ఉస్మాన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# మల్లికుదుర్ల గ్రామంలో ఆగని చోరీలు

**వేలేరు,అక్టోబర్5(తెలంగాణ ముచ్చట్లు):**

వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో వరుసగా జరుగుతున్న దొంగతనాలు స్థానికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. గ్రామానికి చెందిన బొజ్జ రాజు (48) ఆదివారం ఉదయం తన గేదెల కొట్టం వద్దకు వెళ్లగా, గేటు వద్ద టైర్ల అచ్చులు కనిపించడంతో అనుమానం వచ్చింది. లోపలికి వెళ్లి చూసేసరికి నాలుగు పొట్టేళ్లు, నాలుగు మేకలు, నాలుగు గొర్రెలు దొంగతనం జరిగినట్లు గుర్తించారు. దొంగతనానికి గురైన వాటి మొత్తం విలువ సుమారు 80 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు.ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు సమాచారం ఇవ్వగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. గ్రామంలో ఇటీవలి కాలంలో ఇలాంటి చోరీలు పెరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.



# పెంటన్న యాదవును పరామర్శించిన జిల్లెల్ల చిన్నారెడ్డి

**వనపర్తి,అక్టోబర్5(తెలంగాణ ముచ్చట్లు):**



వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్ ను రాష్ట్ర ప్రవళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి పరామర్శించారు. వనపర్తి జిల్లా పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో నిర్వహించే అభ్యర్థుల సన్నాహక సమావేశానికి వెళ్లిన సమయంలో అకస్మాత్తుగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.వెంటనే వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించబడ్డారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి పెంటన్న యాదవ్ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, వైద్యులతో సంప్రదించి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.పెంటన్నను పరామర్శించిన వారిలో వనపర్తి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి మొగిలి సత్య రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్యం, బాజా శ్రీను, పాలమూరు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తికి కేంద్రీయ విద్యాలయం మంజూరు

- జిల్లా ప్రజల చిరకాల కోరిక నెరవేరింది
- జిల్లెల చిన్నారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

**వనపర్తి,అక్టోబర్ 5 (తెలంగాణ ముచ్చట్లు):**



వనపర్తి జిల్లా ప్రజల చిరకాల కోరిక అయిన కేంద్రీయ విద్యాలయం మంజూరు కావడం పట్ల రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – "వనపర్తి జిల్లాలో కేంద్రీయ విద్యాలయం స్థాపన అవసరాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాం. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ప్రతిపాదనలు పంపడంతో కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో జిల్లా ప్రజల స్వప్నం నెరవేరింది" అని తెలిపారు. అలాగే, కేంద్ర ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ – "కేంద్రీయ విద్యాలయం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని, నిధులను ప్రభుత్వం త్వరగా కేటాయించేటట్లు చూసి, పనులు వేగంగా పూర్తయ్యేలా కృషి చేస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు.



# తులజా శ్రీ యువజన సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి నిమర్జనం

**చర్లపల్లి, అక్టోబర్ 5 (తెలంగాణ ముచ్చట్లు):**

చర్లపల్లి డివిజన్ లో కుషాయిగూడ, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ లో తులజా శ్రీ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమ్మవారి నిమర్జన ఉత్సవం ఘనంగా జరిగింది. భక్తులు అమ్మవారి చీరల వేలంలో ఆసక్తిగా పాల్గొని, ఒక్కొక్కరు తమకు నచ్చిన చీరను పొందుతూ భక్తి ప్రకాశాన్ని చూపించారు.సభ్యులు, భక్తులు అమ్మవారి ఆశీర్వాదాలను పొందాలని ప్రార్థిస్తూ, ఉత్సవాన్ని మరింత ఆధ్యాత్మికంగా మార్చారు. తులజా శ్రీ యువజన సంఘం ఈ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహిస్తూ, భక్తులకు సౌకర్యాలను కల్పించారు. ఉత్సవం సందర్భంగా ఆలయ పరిధి వైభవంగా అలంకరించబడింది, మరియు భక్తులు ఉత్సాహంగా అమ్మవారి దర్శనం చేశారు.





# డీఎస్పీ సుమశ్రీ కి ఘన సన్మానం
# గ్రామస్తులు, యువత అభినందనలు

**వనపర్తి,అక్టోబర్ 6 (తెలంగాణ ముచ్చట్లు):**

వనపర్తి మండల పరిధిలోని చిన్నగొంటపల్లి గ్రామానికి చెందిన గొర్ల సుమశ్రీ మేడమ్, ఇటీవల విడుదలైన గ్రూప్ 1 ఫలితాల్లో డీఎస్పీగా ఎంపిక కావడంతో పెద్దమందడి మండల కేంద్రంలో ఘనంగా సన్మానించబడ్డారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు, పూలమాలలు, శాలువలతో సుమశ్రీ మేడమ్ ను ఉల్లాసభరితంగా అభినందించారు.యువతను ప్రేరేపించే ఈ ఘట్టం కోసం అంబేద్కర్ యూత్ సభ్యులు మాట్లాడుతూ, "మామూలు కుటుంబంలో జన్మించి, కష్టపడి డీఎస్పీ స్థాయికి చేరిన సుమశ్రీ మేడమ్ గ్రామానికి, యువతకు గర్వకారణం. ఆమె విజయవంతమైన ప్రయాణం ప్రతి యువతికి ప్రేరణగా నిలుస్తుంది" అని అన్నారు. సుమశ్రీ భవిష్యత్‌లో ఉత్తమ డీఎస్పీగా ఎదిగి, జిల్లాకు గౌరవం తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఘన సన్మాన కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు, అంబేద్కర్ యూత్ సభ్యులు సంతోషంతో పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల విజయానికి బిఆర్ఎస్ శ్రేణులకు దిశా నిర్దేశం

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి,అక్టోబర్5(తెలంగాణ ముచ్చట్లు):**




వనపర్తి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పెద్దమందడి మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల విజయానికి బిఆర్ఎస్ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ మాట్లాడుతూ, గత 10 సంవత్సరాల ప్రజా సంక్షేమ పాలనతో పోల్చి, 2 సంవత్సరాల విధ్వంస పాలన ప్రజలను విసిగింపజేసిందని పేర్కొన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి పథకాలు అమలు చేయకుండా ప్రజలను హరించడంలో కొనసాగుతున్నారని తెలిపారు. అయితే, కె.సి.ఆర్ సంక్షేమ కార్యక్రమాలు నియోజకవర్గంలో సృష్టించిన అభివృద్ధి మాత్రమే స్పష్టంగా కనిపిస్తున్నట్టు, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కాగితాలకు పరిమితం అయ్యిందని ఆయన పేర్కొన్నారు.మాజీ మంత్రి సింగిరెడ్డి పిలుపునిచ్చారు. – కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను విస్తృతంగా ప్రచారం చేసి, పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని.ఈ కార్యక్రమంలో నాయకులు జగదీశ్వర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, విజయ్ కుమార్, వేణు యాదవ్, నాగేంద్రం యాదవ్, సేనాపతి తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థంగా పనిచేస్తేది కమ్యూనిస్టులే

- జిల్లెల చిన్నారెడ్డి
- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

**వనపర్తి,అక్టోబర్5(తెలంగాణ ముచ్చట్లు):**

నిస్వార్థంగా పనిచేసేది కమ్యూనిస్టు నాయకులేనని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణం సిపిఎం నాయకులు పుట్ట ఆంజనేయులు భార్య పుట్ట వరలక్ష్మి కోసం చిట్యాల గ్రామంలోని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సంస్మరణ సభలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో వరలక్ష్మికి ఘనంగా నివాళులు అర్పించారు.చిన్నారెడ్డి మాట్లాడుతూ, ఆంజనేయులు ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే నిజమైన నాయకుడని, వరలక్ష్మి శరీరాన్ని వైద్య కళాశాలకు దానం చేసి, విద్యార్థులు ఉత్తమ వైద్యులుగా ఎదగడానికి సహాయపడటం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి, కోలుకుని ధైర్యంగా ఉండాలని, భగవంతుని ప్రార్థనల ద్వారా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని చిన్నారెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా, మండల స్థాయి నేతలు, సీనియర్ పార్టీ నాయకులు, యువక సంఘాలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఈ దీపావళికి బంగారం కొనడం మరింత కష్టం!

దీపావళి సమీపిస్తున్నకొద్దీ, బంగారం, వెండి ధరలు చారిత్రాత్మక గరిష్టాలకు చేరుకుంటున్నాయి. ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, పండుగ డిమాండ్, సెంట్రల్ బ్యాంక్ విధానాల వల్ల పసిడి ధరలు మరింత పెరుగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో బంగారం ధరలు ఇప్పటికే 10 గ్రాములకు రూ .1,18,000 దాటగా, వెండి కిలోకు రూ .1,44,000 దాటింది. దీపావళి రోజు అంటే అక్టోబర్ 21 నాటికి బంగారం రూ .1.22 లక్షలు, వెండి రూ .1.50 లక్షలకు చేరుకుంటాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.



ఆజ్యం పోస్తున్న ప్రపంచ పోకడలు

అంతర్జాతీయంగా, బంగారం ఔన్స్ కు 3950- 4000 డాలర్లకు చేరుకుంటుందని, అలాగే వెండి ఔన్స్ కు 49- 50 డాలర్లకు పెరుగుతుందని అంచనా. ఈ ధరల వేగానికి విశ్లేషకులు చెబుతున్న కారణాలు.. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ డోవిష్ (తక్కువ వడ్డీ రేట్లు, వృద్ధికి ప్రాధాన్యం) వైఖరి, బలహీనపడుతున్న అమెరికన్ డాలర్, బలమైన ఈటీఎఫ్ ఇన్‌ఫ్లోలు, భారతదేశ పండుగ, వివాహ సీజన్ల నుండి బలమైన డిమాండ్.

**వెండికి పారిశ్రామిక డిమాండ్**

సౌరశక్తి, ఎలక్ట్రిక్ వాహనాలు, గ్రీన్ టెక్నాలజీస్ వంటి రంగాల నుండి పెరుగుతున్న పారిశ్రామిక డిమాండ్ కూడా వెండి ర్యాలీకి మద్దతు ఇస్తోంది. సరఫరా పరిమితులు, రూపాయి విలువ తరుగుదల మరింత ఊపందుకుంటోంది.

# ఫాస్టాగ్ లేకపోతే డబుల్ ఛార్జ్..

జాతీయ రహదారులపై వెళ్లే వాహనదారులు తమ వాహనాలకు ఫాస్టాగ్ లేకపోతే డబుల్ ఛార్జ్ చెల్లించాల్సి ఉంటుంది. ఫంక్షనల్ ఫాస్టాగ్‌లు లేని వాహనాలు లావాదేవీలో నగదును ఉపయోగిస్తే రెట్టింపు రుసుము చెల్లించాలి. అదే యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్) ద్వారా చెల్లిస్తే వినియోగదారు రుసుముకు 1.25 రెట్లు మాత్రమే వసూలు చేస్తారు. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడంతోపాటు జాతీయ రహదారులపై టోల్ ప్లాజాల వద్ద నగదు లావాదేవీలను తగ్గించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

సవరించిన జాతీయ రహదారుల రుసుము (రేట్లు, వసూళ్ల నిర్ణయం) నిబంధనలు, 2008 ప్రకారం.. చెల్లుబాటు అయ్యే, ఫంక్షనల్ ఫాస్టాగ్ లేకుండా ఫీజు ప్లాజాలోకి ప్రవేశించే వాహనాలు యూపీఐ ద్వారా చెల్లింపును ఎంచుకుంటే ఆ వాహన కేటగిరికి వర్తించే వినియోగదారు రుసుము కంటే 1.25 రెట్లు మాత్రమే వసూలు చేస్తారని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ తెలిపింది.

కొత్త ఫీజుల విధానం నవంబర్ 15 నుండి అమల్లోకి వస్తుంది. "ఈ సవరణ ఫీజు వసూలు ప్రక్రియను బలోపేతం చేయడం, టోల్ వసూలులో పారదర్శకతను పెంచడం తోపాటు జాతీయ రహదారి వినియోగదారులకు ప్రయాణ సౌలభ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది" అని రోడ్డు రవాణా శాఖ పేర్కొంది.

# యుద్ధాల చీకటిలో మానవత



'ఇక యుద్ధం వద్దు, ఇంకెప్పుడూ యుద్ధం వద్దు' అని 1965లోనే పోప్ ఆరవ పాల్ ఘోషించారు. శాంతిని కోరుకునేవారు ఆయనను అభిమానించకుండా ఎలా ఉంటారు? యుద్ధాలు ఏ సమస్యనూ పరిష్కరించవు. శత్రుత్వాన్ని, విద్వేషాన్ని మాత్రమే పెంపొందిస్తాయి. 1945లో 51 దేశాలు సమున్నత ఆశయాలతో ఐక్యరాజ్యసమితిని సృష్టించాయి. అన్ని దేశాలూ శాంతి సామరస్యాలతో శాంతియుత సహజీవనం చేస్తూ సంపద్వంతం చేస్తూ తమ ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరుస్తాయని ఆశించాయి. చరిత్ర చెప్పిందేమిటి? ఐక్యరాజ్యసమితి విఫలమయిందనే కాదూ? ఆ ప్రపంచ సంస్థ చూస్తుండగానే గత ఎనిమిది దశాబ్దాలలో అనేక యుద్ధాలు జరిగాయి. ప్రస్తుతం రెండు యుద్ధాలు ప్రపంచాన్ని కుదిపివేస్తున్నాయి. ఉక్రెయిన్ యుద్ధం ఫిబ్రవరి 24, 2022న ఆరంభమయింది. ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడంతో ప్రజ్వరిల్లిన ఈ యుద్ధాగ్నులు ఇప్పటికీ ఆరలేదు. ఎప్పటికి ఆరిపోతాయో తెలియదు. సోవియట్ యూనియన్ ఆఫ్ సోషలిస్ట్ రిపబ్లిక్స్ ఉనికిలో ఉన్నప్పుడు ఉక్రెయిన్ అందులో భాగంగా ఉండేది. చాలా మంది రష్యన్లు, రష్యన్ భాష మాట్లాడేవారు ఉక్రెయిన్‌గా పిలవబడే ప్రాంతంలో నివశిస్తుండేవారు. 1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైనప్పుడు ఉక్రెయిన్ ఒక సార్వభౌమిక గణతంత్ర రాజ్యంగా ప్రభవించింది. 2014%%22 సంవత్సరాల మధ్య ఉక్రెయిన్ ప్రాంతాలు అయిన క్రిమియా, డొనెట్స్క్, లుహన్స్కిలను రష్యా ఆక్రమించుకుని బలవంతంగా తనలో కలిపివేసుకున్నది. తనను వ్యతిరేకించే సైనిక కూటమి 'నాటో' సభ్యత్వానికై ఉక్రెయిన్ దరఖాస్తు చేసుకుందని, ఉక్రెయిన్‌ను ఉపయోగించుకుని నాటో దేశాలు తనను చుట్టుముట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని, తత్కారణంగా తన జాతీయ భద్రతకు ముప్పు ఏర్పడినందునే ఉక్రెయిన్‌ను ఆక్రమించుకోవడం అనివార్యమయిందని రష్యా సమర్థించుకున్నది. ఉక్రెయిన్ ఒక సార్వభౌమిక దేశం. ఆ దేశం నాటోలో చేరినా, చేరకపోయినా స్వతంత్ర దేశంగా మనుగడ సాగించేందుకు ఆ దేశానికి సంపూర్ణ హక్కు ఉన్నది. ప్రపంచ దేశాలు ఆ హక్కును గౌరవించాలి. ఉక్రెయిన్ స్వతంత్ర రాజ్యంగా సంపూర్ణ రక్షణతో మనగలిగేందుకు ప్రపంచం హామీ పడాలి. మూడేళ్ల క్రితం ప్రారంభమైన యుద్ధం ఉక్రెయిన్ మనుగడకు తీవ్ర హానికరంగా పరిణమించింది. సెప్టెంబర్ 10, 2025 నాటికి రష్యా దాడుల్లో ఉక్రెయిన్‌లో 14,116 మంది పౌరులు మరణించారని, 36,481 మంది క్షతగాత్రులు అయ్యారని ఆ దేశంలో ఉన్న ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంఘం ప్రతినిధులు సమగ్ర సాక్ష్యాధారాలతో నమోదు చేశారు. 56 లక్షల మంది ఉక్రెయిన్ పౌరులు ఇతర దేశాలకు పరారవ్వగా మరో 37 లక్షల మంది పౌరులు దేశంలోనే నిరాశ్రయులు అయ్యారు. ఈ యుద్ధంలో ఉభయ పక్షాలలోను (రష్యా తరపున పోరాడుతున్న కొరియా సైనికులతో సహా) మొత్తం పది లక్షల మందికి పైగా సైనికులు మరణించారు. ఉక్రెయిన్‌కు పాశ్చాత్య దేశాలు వందల కోట్ల డాలర్ల విలువైన ఆయుధాలు, సైనిక సామగ్రిని సరఫరా చేస్తున్నాయి (ఈ యుద్ధంలో నేరుగా పాల్గొనేందుకు అవి వెనుకాడుతున్నాయి). అయినప్పటికీ ఉక్రెయిన్ యుద్ధంలో ఓడిపోతోంది. అన్ని విధాల భారీనష్టాలు చవిచూస్తోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై ఒత్తిడి చేసి ఈ యుద్ధాన్ని నిలిపివేయగల దక్షత అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ఉన్నది. అయితే ట్రంప్ అందుకు సుముఖంగా లేడు. ఆత్మరక్షణకై ఉక్రెయిన్ యుద్ధం చేస్తోంది. నైతికత, న్యాయబద్ధత ఉక్రెయిన్ పక్షానే ఉన్నాయి. అయినా నిస్సహాయంగా నలిగిపోతోంది. అమెరికా ఊగిసలాట ధోరణి, ఐక్యరాజ్యసమితి అసమర్థతకు ఉక్రెయిన్ బలవుతోంది. ఉక్రెయిన్ యుద్ధం పనికిమాలిన, అనైతిక యుద్ధమని ఒక బలమైన దేశం, పొరుగున ఉన్న ఒక బలహీన రాజ్యంపై చేస్తున్న దురాగతం మినహా మరేమీ కాదని చరిత్ర తప్పక నమోదు చేస్తుంది. ప్రపంచాన్ని అమితంగా కలవరపరుస్తోన్న మరో యుద్ధాన్ని హమాస్ ప్రారంభించింది. పాలస్తీనాలో భాగమైన గాజా ప్రాంతాన్ని పరిపాలిస్తున్న మిలిటెంట్ గ్రూపే హమాస్. ఈ పశ్చిమాసియా ప్రాంతం ఇప్పటికే అనేక యుద్ధాలతో అతలాకుతలమైపోయింది. అక్టోబర్ 7, 2023న హమాస్ ఎలాంటి కవ్వింపు లేకుండా ఇజ్రాయెల్‌పై దాడి చేసింది. ఇది సమర్థించరాని చర్య. హమాస్ దాడిలో 1200 మంది ఇజ్రాయెలీ పౌరులు మరణించారు. మరో 251 మంది ఇప్పటికీ హమాస్ వద్ద బందీలుగా ఉన్నారు. హమాస్ దాడిపై ఇజ్రాయెల్ భీకరంగా ప్రతిస్పందించింది. ఎడతెగని, బహుముఖీనమైన దాడులు ప్రారంభించింది. గాజా నుంచి పాలస్తీనియన్లు అందరినీ గెంటివేయడమే ఇజ్రాయెల్ లక్ష్యంగా ఉన్నది. పాలస్తీనియన్లు లేని గాజాను పూర్తిగా ఇజ్రాయెల్‌లో కలుపుకోవడమే లక్ష్యంగా ఉన్నది. ఇజ్రాయెల్ ఇప్పటికే మరో పాలస్తీనియన్ ప్రాంతమైన వెస్ట్ బ్యాంక్‌ను చాలావరకు ఆక్రమించుకుని అక్కడి జనజీవనాన్ని నియంత్రిస్తోంది. పశ్చిమాసియాలో సుస్థిర శాంతికి ఒక పరిష్కారంగా ఉన్న రెండు దేశాల సిద్ధాంతాన్ని ఇజ్రాయెల్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇజ్రాయెల్ దాడుల్లో గాజాలో 67,000 మంది మరణించారు. వారిలో అత్యధికులు మహిళలు, బాలలే. పాఠశాలలు, ఆసుపత్రులు మొదలైన మౌలిక సదుపాయాలు అన్నీ ధ్వంసమైపోయాయి. ఆహారం, మంచినీరు, ఔషధాలు అందుబాటులో లేక పాలస్తీనియన్లు చనిపోతున్నారు. హమాస్ దాడికి ప్రతీకారంగానే తాము దాడులు చేస్తున్నామని ఇజ్రాయెల్ సమర్థించుకొంటోంది. అయితే ఇది సమర్థించలేని విషయం. ఇజ్రాయెల్ దాడులు మహాభీకరంగా ఉన్నాయి. ఎడతెగకుండా సాగుతున్నాయి. పైగా ఈ దాడుల లక్ష్యం న్యాయవిరుద్ధమైనది.. ఎంతమాత్రం ఆమోదయోగ్యమైనది కాదు. మాతృభూమిని కలిగి ఉండేందుకు పాలస్తీనియన్లకు హక్కు ఉన్నది. గాజాలో శాంతికి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 20 అంశాల 'శాంతి ప్రణాళిక' నొకదాన్ని ప్రతిపాదించారు. ఇజ్రాయెల్ డిమాండ్లను చాలావరకు ఆమోదిస్తున్నట్టు ఈ శాంతి ప్రణాళిక కనిపిస్తున్నది. నేనీ వ్యాసం రాస్తున్న సమయానికి హమాస్ ఆ శాంతి ప్రణాళికను ఆమోదిస్తున్నదీ లేనిదీ తెలియరాలేదు. అన్నీ కోల్పోయి ఆకలి దప్పులతో అలమటిస్తున్న పాలస్తీనియన్లకు శాంతిని సమకూర్చాలంటే ట్రంప్ శాంతి ప్రణాళికను ఆమోదించడం మినహా హమాస్‌కు గత్యంతరం లేదు. అయితే ట్రంప్ శాంతి ప్రణాళికను ఆమోదించడమంటే పాలస్తీనియన్ల భవిష్యత్తును బాహ్య శక్తులకు స్వాధీనం చేయడమే అవుతుంది. ఇందులో ఎటువంటి సందేహం లేదు.

# బిట్‌కాయిన్ సరికొత్త రికార్డ్.. ఆల్‌టైమ్ గరిష్టాలకు చేరిన ధర

అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా.. పెట్టుబడిదారులలో ఆందోళన మొదలైంది. డాలర్ విలువ రోజురోజుకి తగ్గుముఖం పట్టింది. ఈ తరుణంలో బిట్‌కాయిన్ వాల్యూ ఆదివారం ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరుకొని.. 1,25,000 డాలర్ల మార్కును దాటింది. అంటే భారతీయ కరెన్సీ ప్రకారం ఒక బిట్‌కాయిన్ విలువ సుమారు రూ. 1.08 కోట్లు.

Advertisement

ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ విలువ తాజాగా 1,25,689 డాలర్లకు చేరుకుంది. ఆగస్టు 14న నెలకొల్పిన 1,24,514 రికార్డును సైతం.. ఇప్పుడు అధిగమించింది. ప్రస్తుత పరిస్థితులు బిట్‌కాయిన్ విలువను అమాంతం పెంచే అవకాశం ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. అంతే కాకుండా అమెరికా స్టాక్‌లలో లాభాలు, బిట్‌కాయిన్ లింక్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లోకి ఇన్‌ఫ్లోలు పెరిగాయి.

ఇటీవల ప్రారంభమైన ప్రభుత్వ షట్‌డౌన్.. డబ్బును సురక్షితమైన ఆస్తులలో పెట్టుబడి పెట్టేలా చేసింది. మార్కెట్ వర్గాలు దీనిని 'డీబేస్‌మెంట్ ట్రేడ్' అని పిలుస్తున్నారు. "ఈక్విటీలు, బంగారం, పోకీమాన్

బిట్‌కాయిన్ పెరుగుదలపై విక్రమ్ సుబ్బురాజ్



కార్డుల వంటి సేకరణలతో సహా అనేక ఆస్తులు ఆల్ టైమ్ గరిష్టాలను తాకాయి. డాలర్ విలువ తగ్గడం.. బిట్‌కాయిన్ విలువ పెరగడంలో ఆశ్చర్యం ఏమీ లేదు" అని క్రిప్టో ప్రైమ్ బ్రోకరేజ్ సంస్థ ఫాల్కన్ఎక్స్ మార్కెట్ల కో హెడ్ జాషువా లిమ్ అన్నారు.

సాధారణంగా అక్టోబర్ నెల బిట్‌కాయిన్‌కు అనుకూలమైనది.. దీనిని "అప్‌టోబర్" అని మార్కెట్ నిపుణులు పిలుచుకుంటారు. గత కొన్నేళ్లుగా బిట్‌కాయిన్ పెరుగుతూనే ఉంది. రానున్న రోజుల్లో మరింత పెరుగుతుందని చెప్పడంలో కూడా ఎలాంటి సందేహం లేదని చెబుతున్నారు.

**ఏమన్నారంటే?**

బిట్‌కాయిన్ విలువ 125000 డాలర్లు దాటడం అనేది మరో మైలురాయి కాదు. గత కొంతకాలంగా దీని విలువ పెరుగుతూనే ఉంది. పరిస్థితులు కూడా బిట్‌కాయిన్‌కు అనుకూలంగా మారుతున్నాయి. దీనికి కారణం రికార్డు స్థాయిలో పెట్టుబడులు రావడం, పెరుగుతున్న సంస్థాగత భాగస్వామ్యం.. స్థిరమైన డిమాండ్ అని జియోటస్ సీఈవో విక్రమ్ సుబ్బురాజ్ అన్నారు. అంతే కాకుండా.. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులకు బిట్‌కాయిన్ ఒక ప్రత్యేక ఆస్తి అని కూడా ఆయన పేర్కొన్నారు.

# 6జీ సారథ్యానికి భారత్ సిద్ధం

ఈ నెల 8 నుంచి 11 వరకు న్యూఢిల్లీలో నిర్వహించే ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) 2025 సదస్సులో ప్రధానంగా 6జీ వ్యవస్థను అభివృద్ధి చేయడం, భాగస్వామ్యాలను ఏర్పాటు చేసుకోవడంపై దృష్టి పెట్టనున్నారు. విశ్వసనీయ భాగస్వామిగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన భారత్, 6జీ వ్యవస్థను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించగలదని డిజిటల్ టెక్నాలజీ ప్లాట్‌ఫాం ఐఎంసీ సీఈవో పి. రామకృష్ణ తెలిపారు.

'6జీ వ్యవస్థకు ప్రధానమైన అంశాలను అనుసంధానం చేయగలిగే కీలక ప్లాట్‌ఫాంగా ఇండియా మొబైల్ కాంగ్రెస్ ఎదుగుతోంది. ఇందులో భారత్‌తో పాటు యూరప్, బ్రిటన్, అమెరికా, జపాన్, దక్షిణ కొరియా తదితర దేశాల నుంచి పరిశ్రమకు చెందిన సీనియర్




నేతలు, నిపుణులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు' అని ఆయన పేర్కొన్నారు. 6జీ సిపోజియంలో టెక్నాలజీ దిగ్గజాలతో పాటు ఐఐటీ, అంతర్జాతీయ యూనివర్సిటీల్లాంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల నుంచి విద్యావేత్తలు పాల్గొనున్నారు.

6జీకి సంబంధించిన టెక్నాలజీలు, కృత్రిమ మేధ నెట్‌వర్క్‌లు, స్పెక్ట్రం క్రమబద్ధీకరణ తదితర అంశాలపై అత్యున్నత స్థాయిలో చర్చలు జరపనున్నట్లు రామకృష్ణ చెప్పారు. 7,000 మంది పైగా గ్లోబల్ ప్రతినిధులు, 800 మంది వక్తలు, 150 దేశాల నుంచి 400 మంది ఎగ్జిబిటర్లు ఇందులో పాల్గొంటారని అంచనా. 6జీ గ్లోబల్ రేసుకు భారత్ సారథ్యం వహించనుందని సెల్యులార్ ఆపరేటర్స్ సమాఖ్య సీవోఏఐ డైరెక్టర్ జనరల్ ఎస్‌పీ కొచ్చర్ తెలిపారు.

ఏఐ, జెన్‌ఏఐ టెక్నాలజీల్లో భారతీయ డిజిటల్ ఆవిష్కరణలు, దేశీయంగా టెలికం రంగాన్ని సరికొత్తగా తీర్చిదిద్దేందుకు ఉపయోగపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. 5జీ విస్తరణ, 6జీ సన్నద్ధతకు 6 గిగాహెర్ట్జ్ బ్యాండ్‌ను సమర్థవంతంగా కేటాయించడం కీలకంగా ఉంటుందని వివరించారు.

# ఇప్పటికీ వీడని సందేహాలు

బిహార్‌లో వివాదరహితంగా, పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపొందించాలన్న సదుద్దేశం ఎన్నికల సంఘానికి(ఈసీ)కి ఉందా? మంగళవారం విడుదల చేసిన బిహార్ ఓటర్ల తుది జాబితా గమనిస్తే ఈ విషయంలో ఎవరికైనా సంశయం కలుగుతుంది. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 7.42 కోట్లని ఆ జాబితా ప్రకటిస్తోంది. వివాదాస్పదమైన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట జూన్ 24న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభించే నాటికి బిహార్ ఓటర్ల సంఖ్య 7.89 కోట్లు.




అంతకు ఆర్నెల్ల ముందు ప్రకటించిన ఆ జాబితాను కాదని మళ్లీ ఆదరాబాదరాగా ఈ సవరణ దేనికని విపక్షాలు ప్రశ్నించాయి. 2003 జనవరి 1ని ప్రాతిపదికగా తీసుకుని, అటుపై జాబితాలోకి ఎక్కిన వారిని సంశయ ఓటర్లుగా పరిగణించి వారి నుంచి వివిధ రకాల పత్రాలు కోరటం కొత్తగా అమల్లోకి తెచ్చిన ప్రక్రియ సారాంశం. దాని ప్రకారం 1987 జూలై 1 లేదా అంతకు ముందు జన్మించినవారు జనన ధ్రువీకరణ పత్రం లేదా పుట్టిన ఊరు ధ్రువీకరణ పత్రం... లేదా రెండూ సమర్పించాలి.

జూలై 1, 1987-డిసెంబర్ 2, 2004 మధ్య జన్మించిన వారు ఈ పత్రాలతో పాటు తల్లితండ్రుల్లో ఎవరో ఒకరి జనన లేదా ప్రాంత ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి. ఆ తర్వాత జన్మించిన వారు తమ ధ్రువీకరణ పత్రాలతో పాటు తల్లితండ్రులిద్దరివీ కూడా సమర్పించాలి. లేనట్టయితే జాబితాలో చోటుండబోదని ఈసీ ప్రకటించింది. సుప్రీంకోర్టు జోక్యంతో చివరకు ఆధార్‌ను చేర్చారు.

ఆగస్టు 1న ప్రకటించిన తొలి ముసాయిదా జాబితా ఓటర్ల సంఖ్యను 7.24 కోట్లుగా ప్రకటించినప్పుడు విపక్షాలు తీవ్రంగా విమర్శించాయి. సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఆధార్‌ను కూడా పరిగణనలోకి తీసుకోవాలన్న ధర్మాసనం సూచన అమలు చేసి తాజాగా ప్రకటించిన ముసాయిదాలో కూడా సంశయాలు తప్పలేదు. 2020 జూలైలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ - జనాభా జాతీయ కమిషన్ సంయుక్తంగా విడుదల చేసిన జనాభా అంచనా నివేదిక ప్రకారం బిహార్‌లో 18 ఏళ్లు, అంతకుపైబడి వయసున్న జనాభా 8.18 కోట్లు. తాజా ఓటర్ల జాబితా గమనిస్తే ఇందులో 76 లక్షలమంది ఓటర్లుగా నమోదు చేసుకోలేదనుకోవాలి.

అయిదేళ్లనాటి కేంద్ర నివేదిక కేవలం అంచనాయే అనుకున్నా తాజాగా ప్రకటించిన ఓటర్ల జాబితాలోని సంఖ్య దానికి దరిదాపుల్లోనైనా ఉండొద్దా? ఈసీ తీరుపై సంశయాలు వ్యక్తం కావటానికి మరో కారణముంది. సెప్టెంబర్ 1న గడువు ముగిసే సమయానికి ఓటర్ల జాబితాలో చేర్చమంటూ తమకు 16.93 లక్షల దరఖాస్తులు అందాయని సంస్థ స్వయంగా ప్రకటించింది. ఇకపై దరఖాస్తులు స్వీకరించేది లేదని కూడా చెప్పింది. మరి 21.53 లక్షలమంది కొత్త ఓటర్లు చేరారని ఇప్పుడెలా ప్రకటించారు? సెప్టెంబర్ 1 తర్వాత కూడా దరఖాస్తులు తీసుకున్నారనుకోవాలా?

రెండింటి మధ్యా వ్యత్యాసం ఏకంగా 4.60 లక్షలుంది. మరి సంశయాలు రావా? దీనిపై వివరణనివ్వొద్దా? ఆ సంగతలా ఉంచి తొలగించిన 47 లక్షలమందిలో ఏయే కారణాలతో ఎంతమందిని తొలగించారన్న డేటా లేదు. ఈసీ అనుమానించినట్టు వాస్తవంగా 'విదేశీయులు'గా ముద్రపడిన వారెందరు? 'అనర్హులైన ఓటర్లు'గా పరిగణించి 3.66 లక్షలమందిని తొలగించామన్నారు. వీరంతా 'విదేశీయులు' అనుకోవాలా? ఏ పత్రమూ దాఖలు చేయలేని వారి మాటేమిటి? ఇక మృతులు, శాశ్వతంగా వలసపోయినవారు,రెండుచోట్ల నమోదైన వారు ఎందరన్న వర్గీకరణ కూడా లేదు. జిల్లాలవారీ డేటా సైతం ఇవ్వలేదు. పట్నా జిల్లాలో ఓటర్ల సంఖ్య 1.63 లక్షలు పెరిగిందని అక్కడి జిల్లా పాలనాయంత్రాంగం చెప్పింది. ఇతర జిల్లాల్లో తగ్గిందని చెప్పటం తప్ప వాటి వివరాలు లేవు.

ఇది ఇక్కడితో ఆగిపోదు. తొలగించిన పేర్లు, కొత్తగా చేర్చిన పేర్లు విపక్షాలు జల్లెడపట్టి ఈసీ ప్రకటించిన తుది జాబితా దుమ్ము దులుపుతాయి. దేశమంతటా 'సర్' అమలు చేస్తామని సంబరంగా ప్రకటించటం కాదు... బిహార్‌లో తలెత్తుతున్న సందే హాలకు ఈసీ సమాధానం చెప్పాలి. పారదర్శకంగా ఉండాలి. ఆంధ్రప్రదేశ్‌తో సహా పలు రాష్ట్రాల్లో ఈవీఎంలపై వచ్చిన సంశయాలను ఇంతవరకూ ఈసీ నివృత్తి చేయలేదు. ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతను పెంచడానికి ఏం చేయబోతున్నారో చెప్పిందీ లేదు. ఈ దశలో ఈసీ చిత్తశుద్ధిని పార్టీలైనా, ప్రజానీకమైనా నమ్మగలరా?

# వసతి గృహాల సమస్యలు పట్టవా?



**తెలంగాణలోని సంక్షేమ వసతి గృహాల్లో 7,65,705 మంది విద్యార్థులు ఉంటున్నారు. బుర్రా వెంకటేశం ఆధ్వర్యంలోని ఉన్నతాధికారుల కమిటీ ప్రతిపాదనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం 10 నెలల క్రితం డైట్ చార్జీలను 40 శాతం పెంచింది.**

**ద్రవ్యోల్బణంతోపాటు జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) సూచనలను పరిగణనలోకి తీసుకున్న ఈ కమిటీ కాస్మొటిక్ చార్జీలను 200 శాతం వరకు పెంచాలని కూడా ప్రతిపాదించింది. అంతేకాదు, ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా వసతిగృహాలకు డైట్ బిల్లులు చెల్లించాలని కోరింది. అయితే, రాష్ట్రవ్యాప్తంగా వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఓ విద్యార్థిని మరణించడం, తల్లిదండ్రుల నుంచి తీవ్ర ఒత్తిళ్లు, తత్ఫలితంగా సర్కారుపై వస్తున్న వ్యతిరేకతను దారిమళ్లించేందుకు డైట్ చార్జీలను ప్రభుత్వం పెంచింది. డైట్ చార్జీలు పెంచామని, ఇకపై విద్యార్థులకు ఆకలి బాధలుండవని, ఫుడ్ పాయిజన్ ఘటనలు పునరావృతం కావని మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు గప్పాలు కొట్టారు. అయినా ఇంకా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతుండటం శోచనీయం.**

**ఉన్నతాధికారుల కమిటీ చేసిన ప్రతిపాదనల్లో డైట్ చార్జీల పెంపును మాత్రమే అమలు చేసి రాష్ట్ర సర్కారు చేతులు దులిపేసుకున్నది. గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెలా డైట్ చార్జీలను చెల్లించాలన్న ప్రతిపాదనను గాలికొదిలేసింది. 10 నెలలుగా డైట్ చార్జీలను చెల్లించకపోవడంతో వసతి గృహాధికారులు అవస్థలు పడుతున్నారు. పెంచిన డైట్ చార్జీల ప్రకారం మెనూ అందించడం వారికి తలకు మించిన భారంగా మారింది. పర్సనల్ లోన్లు తీసుకొని, ఫైనాన్షియర్ల వద్ద వడ్డీలకు నగదు తీసుకొని, పుస్తెలతాడులమ్మి, తాకట్టు పెట్టి వారు విద్యార్థుల కడుపు నింపుతున్నారు. రాష్ట్రంలో సుమారు 2,300 ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలు, 400కు పైగా గురుకులాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. సర్కారు కిరాయిలు చెల్లించకపోవడంతో యజమానులు భవనాలకు తాళాలు వేస్తున్నారు. భవనాలను ఖాళీ చేయాలని గొడవలకు దిగుతున్న ఘటనలను రాష్ట్రవ్యాప్తంగా చూస్తున్నాం.**

**మరోవైపు పాత భవనాలు శిథిలావస్థకు చేరి పెచ్చులూడుతున్నాయి. వర్షా కాలంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నది. బిల్లులు చెల్లించకపోవడంతో వసతి గృహాలకు, గురుకులాలకు కూరగాయలు, పాలు, కోడిగుడ్లు, చికెన్, అరటిపండ్లు అందించే టెండర్‌దారులు చేతులెత్తేశారు. సంక్షేమ వసతి గృహాల అధికారులు, గురుకులాల ప్రధానోపాధ్యాయులపై టెండర్‌దారులు, భవనాల యజమానులు తీవ్ర ఒత్తిడి చేస్తుండటం గమనార్హం.**

**కేజీబీవీల సమస్యలు వర్ణనాతీతం. ఉపాధ్యాయులు లేకపోవడం, నిధుల కొరత, మౌలిక సదుపాయాల లేమి తదితర సమస్యలు కేజీబీవీలను తీవ్రంగా వేధిస్తున్నాయి. ఇతర సొసైటీలతో పోలిస్తే అక్కడి విద్యార్థులు పొందుతున్న సౌకర్యాలు చాలా తక్కువ. ఉద్యోగ భద్రత కల్పించాలని, జీవిత బీమా, ఆరోగ్య బీమా వర్తింపజేయాలని అక్కడి ఉద్యోగులు ఎప్పటినుంచో మొరపెట్టుకుంటున్నారు. 20 ఏండ్లుగా శ్రమ దోపిడీకి గురవుతున్నామని సిబ్బంది వాపోతున్నారు.**

**ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ వసతిగృహాలు, గురుకులాలు, కేజీబీవీల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నది. మొత్తంగా విద్యావ్యవస్థ నిర్వీర్యమవుతున్నది. నాసిరకం భోజనం, అపరిశుభ్రమైన పరిసరాలు, వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు, అధికారుల నిర్లక్ష్యం, చాలీచాలని తిండి అందుకు ప్రధాన కారణం. వసతి గృహాలు, గురుకులాల నిర్వహణ కోసం బడ్జెట్ కేటాయింపులు సరిగ్గా లేకపోవడం మరో కారణం. ఇకనైనా ప్రభుత్వం స్పందించి విద్యావ్యవస్థపై దృష్టిసారించాలి. లేకపోతే ప్రభుత్వ విధానాల మూలంగా రానున్న రోజుల్లో వసతి గృహాలు మూతబడే ప్రమాదం ఉన్నది.**

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఈ పండు తింటే మంచిదట..!



మనం తినే పండ్లలో ఆరోగ్యానికి చాలా మేలు చేసే పండ్లలో అంజీర్ పండు చాలా ప్రత్యేకమైనది. చూడటానికి మామూలుగా కనిపించినా.. ఇందులో ఉన్న ఔషధ గుణాలు మనం ఊహించలేనంత గొప్పవి. ముఖ్యంగా పురుషుల ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో ఈ పండు చాలా సహాయపడుతుంది. అంజీర్ పండులో సహజంగా శక్తినిచ్చే విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర శక్తిని పెంచడమే కాకుండా శరీరంలోని అన్ని వ్యవస్థలను సమతుల్యంగా ఉంచుతాయి. ముఖ్యంగా ఇందులో ఉండే జింక్ అనే ఖనిజం పురుషుల్లో టెస్టోస్టిరాన్ హార్మోన్ ను ఉత్తేజపరుస్తుంది. ఇది పురుషుల సంతానోత్పత్తి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. అంజీర్ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు రక్తనాళాల్లో కొవ్వు గడ్డలు ఏర్పడకుండా ఆపుతాయి. దీని వల్ల గుండె సంబంధిత సమస్యలు దూరంగా ఉంటాయి. ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పండులో విటమిన్ బీ6 ఎక్కువగా ఉంటుంది. ఇది మెదడులో హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరిచి మెదడు పనితీరును పెంచుతుంది. దాని వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుంది మంచి ఏకాగ్రత వస్తుంది. అంజీర్ పండులో నెమ్మదిగా జీర్ణమయ్యే ఫైబర్ ఉంటుంది. ఇది కడుపు శుభ్రం చేయడానికి, మలబద్ధకం రాకుండా నివారించడానికి సహాయపడుతుంది. గ్యాస్, అసిడిటీ లాంటి సమస్యలు తగ్గడానికి ఇది సహజ చికిత్సలా పని చేస్తుంది. నిద్రలేమి సమస్యతో బాధపడే వారికి అంజీర్ పండు ఒక మంచి సహాయకారి. ఇందులో ఉండే మెగ్నీషియం, ట్రిప్టోఫాన్ శరీరాన్ని విశ్రాంతి స్థితికి తీసుకెళ్లి నిద్రను మెరుగుపరుస్తాయి. అంజీర్ పండులో ఐరన్ ఎక్కువగా ఉండటం వల్ల హీమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. ఇది రక్తహీనతను నివారించి శరీరాన్ని శక్తివంతంగా మార్చడంలో సహాయపడుతుంది. అలసట, నీరసం లాంటి లక్షణాలు తగ్గుతాయి. రాత్రిపూట రెండు లేదా మూడు ఎండిన అంజీర్ పండ్లను ఒక గ్లాసు పాలలో నానబెట్టి ఉదయం ఖాళీ పొట్టతో తీసుకోవాలి. ఇలా తీసుకోవడం ద్వారా శరీరానికి పూర్తిగా శక్తి లభిస్తుంది. చలికాలంలో వేడి పాలలో వేసుకుని తినడం మంచిది. బాదం, వాల్ నట్ లతో కలిపి తింటే మరింత మంచి ఫలితం ఉంటుంది.



# ఈ నట్స్ బెనిఫిట్స్ తెలిస్తే షాక్ అవుతారు..

ఈ నట్స్ రెగ్యులర్‌గా తినడం వలన మెదడు పనితీరు మెరుగవుతుంది, కాగ్నిటివ్ ఫంక్షనింగ్ పెరుగుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం,సెలేనియం వలన మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది, ఒత్తిడి తగ్గుతుంది. బ్రెజిల్ నట్ స్‌లో సెలేనియం కంటెంట్ అధికంగా ఉంటుంది. సెలేనియం మరియు విటమిన్ ఈ వంటి యాంటీ ఆక్సిడెంట్లు బ్రెజిల్ నట్ స్‌లో అధికంగా ఉంటాయి. దీని వలన ఫ్రీరాడికల్స్ తగ్గుతాయి. బ్రెజిల్ నట్ స్‌లో ప్రోటీన్స్, ఫైబర్, సెలీనియం, కాపర్, మెగ్నీషియం, ఫాస్ఫరస్, జింక్, థయామిన్, విటమిన్ ఇ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ముఖ్యంగా థైరాయిడ్‌కి ఎంతగానో హెల్ప్ అవుతుంది. బ్రెజిల్ నట్ స్‌లో సెలేనియం అధికంగా ఉంటుంది. దీని వలన థైరాయిడ్ పనితీరు మెరుగవుతుంది. ఇమ్యూనిటీ పెరుగుతుంది. థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తిలో సెలీనియం ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది. బ్రెజిల్ నట్స్ తినడం వలన ఈ థైరాయిడ్ పనితీరు మెరుగవుతుంది. విటమిన్ ఈ, ఇతర పోషకాలు బ్రెజిల్ నట్ స్‌లో అధికంగా ఉండటం వలన చర్మం ఎంతో ఆరోగ్యంగా ఉంటుంది.బ్రెజిల్ నట్స్ శరీరంలో క్యాన్సర్ కణాలను నివారించడంలో కూడా ఎంతో మేలు చేస్తాయి. కొలెస్ట్రాల్ నియంత్రణకు కూడా ఇది చాలా మంచిది. ఇది శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది. కాబట్టి, క్యాన్సర్ వంటి వ్యాధులని నివారించడంలో కూడా ఇది ఎఫెక్టివ్‌గా ఉంటుంది. బ్రెజిల్ నట్స్ తినటం వల్ల శరీరంలోని జీవక్రియని పెంచడంతో పాటు ప్రోటీన్లు పుష్కలంగా ఉండడం వల్ల కొవ్వుని తగ్గించడంలో కూడా ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. బ్రెజిల్ నట్స్ రెగ్యులర్‌గా తినడం వలన మెదడు పనితీరు మెరుగవుతుంది, కాగ్నిటివ్ ఫంక్షనింగ్ పెరుగుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం,సెలేనియం వలన మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది, ఒత్తిడి తగ్గుతుంది. బ్రెజిల్ నట్ స్‌లో సెలేనియం కంటెంట్ అధికంగా ఉంటుంది. సెలేనియం మరియు విటమిన్ ఈ వంటి యాంటీ ఆక్సిడెంట్లు బ్రెజిల్ నట్ స్‌లో అధికంగా ఉంటాయి. దీని వలన ఫ్రీరాడికల్స్ తగ్గుతాయి.

# మారేడు పండు జ్యూస్ తాగితే ఎన్నో లాభాలు!



మారేడు పండులోని యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు చర్మంపై ఏర్పడిన దద్దులు, ఇన్ఫెక్షన్లను దూరం చేస్తాయి. మారేడు పండులో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటి సంబంధ సమస్యలు రాకుండా కాపాడుతుంది. తద్వారా కంటిచూపు మెరుగ్గా ఉంటుంది. మారేడు పండులోని యాంటీ ఆక్సిడెంట్లు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. అలాగే గుండె సంబంధ సమస్యలు రాకుండా కాపాడతాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో మారేడు పండు జ్యూస్ తాగితే ఎన్నో లాభాలు! ఉదయాన్నే ఖాళీ కడుపుతో మారేడు పండు జ్యూస్ తాగడం వలన జీర్ణ క్రియ మెరుగుపడడమే కాకుండా మలబద్ధక సమస్యను కూడా నివారిస్తుంది. మారేడు పండు జ్యూస్ షుగర్ లెవెల్స్‌ను కంట్రోల్ లో ఉంచుతాయి. జీవక్రియ మెరుగుపరచడం లో మారేడు పండు జ్యూస్ ఎంతో ఉపయోగపడుతుంది. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్స్ ఉండడం వలన మారేడు పండు జ్యూస్ ఇమ్యూనిటీ బూస్టర్ గా పనిచేస్తుంది. ఈ జ్యూస్ రోజు తాగడం వలన చర్మం ముడుతలు రాకుండా ,ప్రకాశవంతంగా ఉండేలా చేస్తుంది.మారేడు పండులో అదిక ఫైబర్ ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివారించడంతో పాటు గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు రాకుండా కాపాడుతుంది. మారేడు పండులోని యాంటీ ఇంఫ్లమేటరీ గుణాలు చర్మంపై మంట, వాపు వంటి సమస్యలను నివారిస్తాయి. తద్వారా మొటిమల నుంచి రక్షణ పొందవచ్చు. మారేడు పండులోని సమ్మేళనాలు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. తద్వారా అనేక రకాల ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుకోవచ్చు. మారేడు పండులో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది వేడి వాతావరణంలో మీ శరీరం కోల్పోయిన లవణాలను తిరిగి అందించి బాడీని హైడ్రేట్ చేస్తుంది. మారేడు పండులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఫ్రీ రాడికల్స్ వల్ల జరిగే నష్టం నుంచి కాపాడతాయి. అలాగే క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. మారేడు పండులోని అధిక ఫైబర్ తొందరగా కడుపు నిండిన ఫీలింగ్ కలిగిస్తుంది. తద్వారా బరువు అదుపులో ఉంటుంది. మారేడు పండులోని యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు చర్మంపై ఏర్పడిన దద్దులు, ఇన్ఫెక్షన్లను దూరం చేస్తాయి. మారేడు పండులో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటి సంబంధ సమస్యలు రాకుండా కాపాడుతుంది. తద్వారా కంటిచూపు మెరుగ్గా ఉంటుంది. మారేడు పండులోని యాంటీ ఆక్సిడెంట్లు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. అలాగే గుండె సంబంధ సమస్యలు రాకుండా కాపాడతాయి.




# రోజూ బెల్లం ముక్క తింటున్నారా?

నేచురల్ స్వీట్నర్‌గా ఉపయోగపడే బెల్లంలో అనేక పోషకాలు ఉంటాయి. అందుకే ప్రతిరోజూ ఒక చిన్న బెల్లం ముక్క తింటే అనేక ప్రయోజనాలు పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చక్కెరకు బదులుగా బెల్లాన్ని వాడటం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు అంటున్నారు నిపుణులు. ఇది తీపి తినాలని కోరుకునే ఆశను తీర్చడమే కాకుండా, శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. బెల్లంలో ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలున్నాయి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలు. బెల్లం తినడం వల్ల రక్తహీనత తగ్గించుకోవచ్చు. ఇందులో ఉండే ఐరన్ శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచి రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. రోజూ బెలం తినడం వల్ల నెలసరి సమయంలో వచ్చే కడుపునొప్పి నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. వంటకాల్లో బెల్లం వినియోగించి ఈ సమస్యను తగ్గించుకోవచ్చు. బెల్లంలో ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలున్నాయి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలు. బెల్లం తినడం వల్ల రక్తహీనత తగ్గించుకోవచ్చు. ఇందులో ఉండే ఐరన్ శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచి రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. రోజూ బెలం తినడం వల్ల నెలసరి సమయంలో వచ్చే కడుపునొప్పి నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. వంటకాల్లో బెల్లం వినియోగించి ఈ సమస్యను తగ్గించుకోవచ్చు. బెల్లంలో ఉండే కార్బోహైడ్రేట్స్ మన శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తాయి. రోజూ ఓ బెల్లం ముక్క తినడం వల్ల అలసటను కూడా తగ్గించుకోవచ్చు. భోజనం చేశాక ఓ బెల్లం ముక్క తింటే త్వరగా జీర్ణమవుతుంది. దాంతోపాటు స్వీట్స్ తినాలనే కోరికను కూడా తగ్గించుకోవచ్చు. బెల్లంలో యాంటీఆక్సిడెంట్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో హానికరమైన టాక్సిన్లను వెలికితీస్తాయి. సీజనల్ ఇన్ఫెక్షన్లు, జలుబు, దగ్గు లాంటి సమస్యల నుంచి రక్షణ కల్పిస్తాయి. బెల్లంలో ఉండే పొటాషియం, ఫాస్ఫరస్ ఎముకల బలాన్ని పెంచుతాయి. దీనివల్ల శరీరంలో క్యాలరీలు త్వరగా ఖర్చవుతాయి. దీంతో మీరు దృఢంగా ఉంటారు. బెల్లం తినడం ద్వారా గొంతు సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. గొంతు ఇన్ఫెక్షన్లు రాకుండా ఉండాలంటే బెల్లం తినాలి. బెల్లం తినడం వల్ల శ్వాస సంబంధిత సమస్యలు కూడా త్వరగా తగ్గుతాయి. ఆస్తమా, ఎలెర్జీలకు బెల్లం మంచి ఔషధంలా పనిచేస్తుంది. మీరు తరచూ మలబద్ధకంతో బాదపడుతున్నట్లయితే బెల్లం మీకు మంచి పరిష్కారం చూపిస్తుంది. రోజూ బెల్లం తినడం బెల్లం వల్ల ఈ సమస్య తగ్గి మీరు యాక్టివ్‌గా మారుతారు. బెల్లం శరీరంలోని హానికర ద్రవ్యాలను బయటకు పంపించడంలో సహాయపడుతుంది. కాలేయాన్ని శుభ్రంగా ఉంచి, ఆరోగ్యంగా పనిచేసేలా చేస్తుంది. భోజనం చేసిన తర్వాత కొద్దిగా బెల్లం తీసుకుంటే జీర్ణక్రియ మెరుగవుతుంది. అజీర్తి, మలబద్ధకం లాంటి సమస్యలు తలెత్తవు. పేగుల పని తీరును సజావుగా చేస్తుంది. బెల్లం శరీరాన్ని లోపలినుండి వెచ్చగా ఉంచుతుంది. ముఖ్యంగా చలికాలంలో బెల్లం తినడం వల్ల శరీరం గాఢంగా వేడి చెందుతుంది. అందుకే చలికాలంలో బెల్లంతో తయారైన పాకాలు, లాడూలు వంటివి తినడం ఆనవాయితీగా మారింది.


# రాత్రిపూట ఎక్కువసార్లు యూరిన్‌కి వెళ్తున్నారా..?

మన శరీర ఆరోగ్యాన్ని సూచించే ముఖ్యమైన అంశాలలో మూత్ర విసర్జన ఒకటి. మనం రోజులో ఎన్నిసార్లు మూత్రానికి వెళ్తున్నామనే దానిపై మన ఆరోగ్యం ఆధారపడి ఉండొచ్చు. అయితే అందరికీ ఒకే విధంగా ఉండదు. వయసు, జీవనశైలి, తాగునీటి పరిమాణం లాంటి అంశాలపై ఇది ఆధారపడుతుంది. మన శరీరంలోకి వెళ్లిన నీరు, ఆహారం లాంటివి జీర్ణం అయిన తర్వాత మిగిలిన వ్యర్థ పదార్థాలు మూత్ర రూపంలో బయటకు వస్తాయి. మూత్ర పిండాలు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. తర్వాత తయారైన మూత్రం మూత్రాశయంలో నిల్వ ఉంటుంది. అది నిండినప్పుడు మెదడుకు సంకేతం వెళ్తుంది. అప్పుడు మనం మూత్ర విసర్జన చేస్తాం. ఇది ఒక సహజ ప్రక్రియ. సాధారణంగా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి రోజులో సగటున 6 నుంచి 7 సార్లు మూత్ర విసర్జన చేస్తాడు. అయితే రోజుకు 4 నుంచి 10 సార్లు మధ్యలో ఉన్నా అది కూడా సాధారణమే. కానీ రాత్రి సమయంలో ఒకసారికి మించి తరచుగా మూత్రానికి వెళ్లడం సాధారణం కాదు. ఇది శరీరంలో ఏదో మార్పు జరుగుతోందనే సంకేతం కావొచ్చు. ఈ కారణాల వల్ల కొంతమందికి తరచుగా మూత్రానికి వెళ్లాల్సి రావచ్చు. కానీ కొన్ని సార్లు ఇది దాగి ఉన్న ఆరోగ్య సమస్యల లక్షణం కూడా కావొచ్చు. మీరు రోజులో పదిసార్ల కంటే ఎక్కువ సార్లు లేదా నాలుగు సార్ల కన్నా తక్కువగా మూత్ర విసర్జన చేస్తే అది ఒక హెచ్చరిక కావొచ్చు. అలాగే కింద ఇచ్చిన లక్షణాలు ఉన్నా వెంటనే డాక్టర్ ను కలవాలి. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ ను కలిసి అసలు కారణాన్ని తెలుసుకొని చికిత్స తీసుకోవాలి. మీ శరీరానికి సంబంధించిన చిన్న చిన్న విషయాలను గమనించడం ద్వారా పెద్ద సమస్యలను ముందుగానే నివారించవచ్చు. మూత్ర విసర్జన అలవాట్లు కూడా అలాంటి వాటిలో ఒకటి. అలవాట్లు సాధారణంగా ఉన్నా బాగానే ఉంటుంది. కానీ మార్పులు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకండి. ఆరోగ్యంగా ఉండటానికి ఎప్పటికప్పుడు శరీర సంకేతాలను గమనిస్తూ ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.



# ఈ ఆహార పదార్థాలతో క్యాన్సర్ ముప్పు!

ప్రస్తుతం క్యాన్సర్ అనేది చాపకింద నీరులా విస్తరిస్తుంది. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ఎవరినీ వదిలిపెట్టడం లేదు. ప్రాథమిక స్థాయిలో కూడా దీని లక్షనాలు గుర్తించడం చాలా కష్టమైపోతుంది. దీని వలన చాలా మంది తమ ప్రాణాలు కోల్పోతున్నారు. అందుకే క్యాన్సర్ పట్ల ప్రత్యేక అవగాహన కలిగి ఉండటమే కాకుండా మంచి ఆహారం తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. ప్రస్తుం క్యాన్సర్ కేసులు అనేవి విపరీతంగా పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా క్యాన్సర్ ప్రమాదంలో కీలక పాత్ర ఆహారందే ఉండటం వలన కొన్ని రకాల ఆహారపదార్థాలకు చాలా దూరంగా ఉండాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. హార్వర్డ్ పరిశోధన బృధం చేసిన ఓ పరిశోధనలో కొన్ని రకాల ఆహార పదార్థాలను అతిగా తీసుకోవడం వలన క్యాన్సర్ ప్రమాదం పెరుగుతుందని చెప్తున్నారు. ప్రాసెస్ చేసిన ఫుడ్ క్యాన్సర్ ముప్పుకు పెద్ద కారణం అవుతుందంట. అందుకే వీలైనంత వరకు ఇలాంటి ఆహారపదార్థాలకు చాలా దూరంగా ఉండాలని సూచిస్తున్నారు వైద్య నిపుణులు. ప్రాసెస్ చేయబడిన మాంసాలను తినడం వలన ఇందులోని పాలీ సైక్లిక్ ఆరోమాటిక్ హైడ్రోకార్బన్లు వంటి సమ్మేళానాలు పెద్ద పేగు లేదా కడుపు క్యాన్సర్‌కు కారణం అవుతున్నాయంట. వీటి వలనే చాలా మంది క్యాన్సర్ బారినపడుతున్నారంటున్నారు ఆరోగ్య నిపుణులు. అధికంగా చక్కెర తీసుకోవడం, చక్కెర ఎక్కువగా ఉండే పానీయాలు, ఫుడ్ తీసుకోవడం కూడా క్యాన్సర్‌కు కారణం అవుతుందంట. చక్కెర నేరుగా క్యాన్సర్‌కు కారణం కానప్పటికీ, అధిక మొత్తంలో చక్కెరను దీర్ఘకాలికంగా తీసుకోవడం వల్ల మాత్రం క్యాన్స వచ్చే ప్రమాదం లేకపోలేదు అంటున్నారు నిపుణులు. చక్కెర ఎక్కువ తీసుకోవడం వలన ఊబకాయం, ఇన్సులిన్ నిరోధకత, దీర్ఘకాలిక వాపు వస్తుంది, ఇవన్నీ రొమ్ము , పెద్దప్రేగు క్యాన్సర్‌లతో సహా అనేక క్యాన్సర్‌ల ప్రమాదాన్ని పెంచుతాయంట. అందుకే చక్కెరకు ఎంత దూరం ఉంటే అంత మంచిది. ప్యాకింగ్ చేసిన ఆహారాలు కూడా క్యాన్సర్ కారకాలే అంటున్నారు నిపుణులు. అల్ట్రా-ప్రాసెస్డ్ ప్యాక్డ్ ఆహారాలలో సంకలనాలు, ప్రిజర్వేటివ్‌లు, సోడియం, ట్రాన్స్ ఫ్యాట్‌లు అధికంగా ఉంటాయి. ఇవి వాపు, గట్ మైక్రోబయోమ్, జీర్ణ ,ఇతర క్యాన్సర్‌ల ప్రమాదాన్ని పెంచుతాయంట. అందుకే ప్యాకింగ్ చేసిన



ఆహారాలకు చాలా దూరంగా ఉండాలంట. మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరం. అందుకే మద్యపానం, ధూమపానం చేయకూడదంటారు. అయితే అమెరికన్ క్యాన్సర్ సొసైటీ ప్రకారం, మితమైన ఆల్కహాల్ వినియోగం కూడా రొమ్ము క్యాన్సర్, కాలేయం, అన్నవాహిక,పెద్దప్రేగు క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతుందని తేలిందంట. అందుకే వీటికి దూరంగా ఉండటం చాలా మంచిదని చెప్తున్నారు నిపుణులు.





# వైభవ లక్ష్మి షాపింగ్ మాల్‌లో లక్కీ డ్రా ప్రారంభించిన ఎంపీ కడియం కావ్య

**వరంగల్,అక్టోబర్5(తెలంగాణ ముచ్చట్లు):**
గ్రేటర్ వరంగల్ నగరంలోని వైభవ లక్ష్మి షాపింగ్ మాల్‌లో బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టుదలతో, నిజాయితీతో కష్టపడితే జీవితంలో ఏదైనా సాధ్యమని తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలను తక్కువ ధరలకు అందించేలా మాల్ యాజమాన్యం కృషి చేయాలని సూచించారు. యువ వయస్సులోనే వ్యాపార రంగంలో అడుగుపెట్టి మాల్‌ను స్థాపించిన యాజమాన్య ప్రతినిధులను అభినందించారు. తదనంతరం లక్కీ డ్రా విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మాల్ యాజమాన్య ప్రతినిధులు, వినియోగదారులు పాల్గొన్నారు.

# హమాస్‌కు ట్రంప్ సీరియస్ వార్నింగ్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు పాలస్తీనా గ్రూప్ హమాస్‌ను హెచ్చరించారు. ఇజ్రాయెల్‌తో శాంతి ఒప్పందానికి త్వరపడి, అంగీకరించాలని లేదంటే గాజాలో మరింత విధ్వంసం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు.యుద్ధ విరమణ విషయంలో హమాస్ త్వరగా నిర్ణయం తీసుకోవాలి.. లేకుంటే దానికి ఇచ్చిన అన్ని అవకాశాలు నిలిచిపోతాయి. గాజాలో మళ్లీ ఉద్రిక్తతలు తలెత్తితే సహించేదిలేదంటూ ట్రంప్ తన ట్రూత్ సోషల్ పేజీలోని ఒక పోస్టులో పేర్కొన్నారు.
బందీల విడుదల, శాంతి ఒప్పందానికి అనుగుణంగా ఇజ్రాయెల్ తాత్కాలికంగా బాంబు దాడులను ఆపివేసిందని ట్రంప్ పేర్కొన్నారు. తమ దేశ సీనియర్ రాయబారి ఒకరు బందీల విడుదల వివరాలను ఖరారు చేయడానికి ఈజిప్టుకు వెళుతున్నారని, ఇకపై ఇజ్రాయెల్‌తో పాటు శాంతి ప్రణాళికను అమలు చేయడంలో హమాస్ జాప్యం చేస్తే సహించబోమని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. బందీల విడుదలపై వివరాలను ఖరారు చేసేందుకు, ఇజ్రాయెల్, హమాస్ మధ్య వివాదాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు రూపొందించిన ఒప్పందంపై చర్చించేందుకు అమెరికా రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ ఈజిప్టుకు ప్రాంతానికి వెళుతున్నారని వైట్ హౌస్ అధికారి మీడియాకు తెలిపారు.
రెండేళ్లుగా కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించే ప్రణాళికకు పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్ శుక్రవారం సానుకూలంగా స్పందించింది. బందీలను విడుదల చేయడానికి, ఒప్పంద వివరాలను చర్చించేందుకు సిద్ధంగా ఉందని పేర్కొంది. ఇదే సమయంలో యుద్ధంలో దెబ్బతిన్న భూభాగంపై బాంబు దాడులను వెంటనే నిలిపివేయాలని ట్రంప్ ఇజ్రాయెల్‌కు పిలుపునిచ్చారు. అయితే ఇజ్రాయెల్ దళాలు ట్రంప్ మాటను ఉల్లంఘిస్తూ గాజాలో దాడులకు దిగాయి. ఇజ్రాయెల్ దాడుల్లో 57 మంది మృతిచెందారని, వారిలో ఒక్క గాజా నగరానికి చెందినవారే 40 మంది ఉన్నారని ఎన్క్లేవ్ పౌర రక్షణ సంస్థ తెలిపింది.



# ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనకు కఠిన నిబంధనలు

ట్రాఫిక్ రూల్స్ బ్రేక్ చేసే వాహనదారులకు హెచ్చరిక. ట్రాఫిక్ రూల్స్ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఇకపై తగిన మూల్యం చెల్లించక తప్పదు. చలాన్ల చెల్లింపు విషయంలో కేంద్రం కీలక సవరణలను ప్రతిపాదించింది. దీని ప్రకారం.. 45 రోజుల్లోగా చలాన్లు కట్టాలి.. వాహనాలపై ఐదుకు మించి చలాన్లు ఉంటే ఏకంగా లైసెన్స్ సైతం రద్దు కావచ్చు. ఇకపై వాహనదారులు అప్రమత్తంగా ఉండాల్సిందే.
వివరాల ప్రకారం.. సెంట్రల్ మోటారు వెహికిల్స్ రూల్స్1989లో కేంద్ర రవాణాశాఖ ఈ కీలక సవరణలను ప్రతిపాదించింది. ఈ క్రమంలో చలాన్లపై చర్యల విషయమై కొత్తగా పలు కఠిన నిబంధనల్ని కేంద్ర రవాణాశాఖ తీసుకొచ్చింది. ఈ మేరకు డ్రాఫ్ట్ రూల్స్ నోటిఫికేషన్‌ను తాజాగా విడుదల చేసింది. చలాన్ల జారీ, చెల్లింపు, అప్పీల్ చేయడం వంటి అంశాలను డిజిటల్ మానిటరింగ్, ఆటోమేషన్ ఆధారంగా వేగవంతం చేయాలని తెలిపింది. నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనదారుకు సంబంధిత అధికారులు మూడురోజుల్లోగా ఎలక్ట్రానిక్ రూపంలో నోటీసు జారీ చేయాలని, ఫిజికల్ రూపంలో 15 రోజుల్లోగా నోటీసు పంపాలని స్పష్టం చేసింది.



**కొత్త రూల్స్ ప్రకారం..**

- ఎంవీ(మోటారు వెహికిల్) యాక్టు ప్రకారం..ఒక వాహనంపై ఐదు, అంతకంటే ఎక్కువ చలాన్లు ఉంటే.. డ్రైవింగ్ లైసెన్సును సంబంధిత అథార్టీ సస్పెండ్ చేసే అధికారం ఉంది.
- అంతేకాకుండా లైసెన్స్ విషయంలో ఇప్పటికే ఉన్న నిబంధనలు కూడా అలాగే కొనసాగుతాయి.
- కొత్త నిబంధనల ప్రకారం.. చలాన్ చెల్లింపు గడువును 45 రోజుల్లో కట్టాల్సిందే. ప్రస్తుతం 90 రోజుల్లోగా చలాన్ చెల్లించాలి.
- చలాన్ కట్టకపోతే వాహనాన్ని స్వాధీనం చేసుకునే అధికారం పోలీసులకు ఉంటుంది.
- ఒకవేళ చలాన్ల చెల్లింపు సకాలంలో జరగకపోతే.. సదరు వాహనంపై రవాణాశాఖ ఎలాంటి లావాదేవీలను అనుమతించదు.
- ఈ కారణంగా వాహనం అమ్మకం, కొనుగోలు వంటి జరగలేవు. లైసెన్సులో చిరునామా, పేరు మార్పుతోపాటు రెన్యువల్ కూడా కుదరదు.
- ప్రస్తుతం చలాన్లు వాహన యజమాని పేరుతో జారీ అవుతున్నాయి.
- కొత్త రూల్ ప్రకారం.. డ్రైవింగ్ చేస్తున్న సమయంలో యజమాని వాహనం నడపలేదని నిరూపిస్తే.. డ్రైవింగ్ చేసిన వ్యక్తి బాధ్యుడు అవుతారు.

**అభ్యంతరాల స్వీకరణ..**
కేంద్ర రవాణా శాఖ ప్రతిపాదించిన ముసాయిదా నిబంధనలపై అభ్యంతరాలు, సూచనలు ఉంటే ఢిల్లీలో రహదారి రవాణా మంత్రిత్వశాఖలోని అదనపు కార్యదర్శికి పంపవచ్చని కేంద్రం తెలిపింది. comments morth@gov.in కు ఈమెయిల్ కూడా చేయవచ్చని సూచించింది.

# పండుగ సీజన్‌లో టిక్కెట్ ధరలు.. ఎయిర్‌లైన్స్‌ను అప్రమత్తం చేసిన డీజీసీఏ

ఈ దీపావళికి విమాన టిక్కెట్ ధరలు విపరీతంగా పెరుగుతాయేమోనని ఆందోళన చెందే వారికి ఓ గుడ్ న్యూస్. ధరల విషయంలో న్యాయంగా వ్యవహరించాలని వివిధ ఎయిర్‌లైన్స్ సంస్థలను డీజీసీఏ ఆదేశించింది. డిమాండ్‌కు అనుగుణంగా విమాన సర్వీసులను పెంచాలని చెప్పింది. ధరల విషయంలో న్యాయంగా వ్యవహరించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు తాజాగా ఓ ప్రకటన విడుదల చేసింది
పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని టిక్కెట్ ధరల విషయంపై తమంతట తాముగా దృష్టి పెట్టామని డీజీసీఏ పేర్కొంది. అధిక టిక్కెట్ ధరల కారణంగా ప్రయాణికులపై భారం పడకూడదనేదే తమ అభిమతమని చెప్పింది. ప్రధాన రూట్‌లల్లో టిక్కెట్ ధరలను సమీక్షించామని కూడా తెలిపింది. భారత్ అనుసరిస్తున్న ఓపెన్ ఎయిర్ పాలసీ ప్రకారం, టిక్కెట్ ధరలను నిర్ణయించే హక్కు ఎయిర్‌లైన్స్‌కు ఉందని డీజీసీఏ తెలిపింది. అయితే, పండుగ సీజన్‌లో ప్రయాణికుల ప్రయోజనాలను రక్షించేందుకు ఈ విషయంలో జోక్యం చేసుకునే హక్కు తమకు ఉందని స్పష్టం చేసింది .



డీజీసీఏ నోటీసులపై ఎయిర్‌లైన్స్ సంస్థలు స్పందించాయి. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అక్టోబర్, నవంబర్ నెలల్లో అదనపు ఫ్లైట్‌లను అందుబాటులోకి తెచ్చినట్టు పలు ప్రధాన ఎయిర్‌లైన్స్ పేర్కొన్నాయి. దేశీమార్కెట్‌లో 64.2 శాతం వాటాతో నెం.1గా ఉన్న ఇండిగో ఎయిర్‌లైన్స్.. దేశవ్యాప్తంగా 42 సెక్టార్లలో 730 అదనపు ఫ్లైట్లు నిర్వహిస్తామని తెలిపింది. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ కూడా 20 రూట్లల్లో 486 అదనపు ఫ్లైట్ సర్వీసులు అందుబాటులోకి తెస్తామని తెలిపాయి. 38 సెక్టార్లలో 546 అదనపు ఫ్లైట్‌లు నిర్వహించేందుకు స్పైస్ జెట్ ముందుకొచ్చింది. విమాన టిక్కెట్ ధరలపై పూర్తిస్థాయిలో దృష్టిపెట్టామని డీజీసీఏ ప్రతినిధి ఒకరు ఈ సందర్భంగా తెలిపారు.
దేశీమార్కెట్‌లో ఇండిగో లీడర్‌గా కొనసాగుతుండగా ఎయిర్ ఇండియా గ్రూప్ 27.3 శాతం వాటాతో రెండో స్థానంలో ఉంది. మూడో స్థానంలో ఉన్న ఆకాశ ఎయిర్ వాటా 5.4 శాతం. స్పైస్ జెట్ మాత్రం దాదాపు 2 శాతానికి పడిపోయింది. మిగతా చిన్న సంస్థలు మార్కెట్ వాటా మొత్తం కలిపి సుమారు 1 శాతం వరకూ ఉంటుంది.

# ఉక్రెయిన్‌లో ప్రయాణికుల రైలుపై రష్యా డ్రోన్ దాడి.. 30 మందికి గాయాలు

ఉక్రెయిన్‌రష్యా యుద్ధం అంతకంతకూ తీవ్రమవుతోంది. తాజాగా ఉక్రెయిన్‌లోని ఉత్తర సమీ ప్రాంతంలో రష్యా దళాలు డ్రోన్లతో విరుచుకుపడ్డాయి. ప్రయాణికుల రైలుపై బాంబులు పడటంతో పలు బోగాలు మంటల్లో కాలిపోగా, సుమారు 30 మంది ప్రయాణికులు గాయపడ్డారు. దీంతో హుటాహుటిన రెస్క్యూ టీమ్‌లు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ (Zelenskyy) ఈ విషయాన్ని ధ్రువీకరిస్తూ రష్యా చర్యపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. 'సమీ ప్రాంతంలోని రైల్వేస్టేషన్‌పై రష్యా క్రూరమైన డ్రోన్ దాడి జరిపింది. అత్యవసర సర్వీసులన్నీ ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడిన వారి సమాచారం తెలుసుకుంటున్నాం. ఇంతవరకూ 30 మంది గాయపడినట్టు సమాచారం అందింది' అని ఆ ట్వీట్‌లో జెలెన్‌స్కీ పేర్కొన్నారు. సామాన్య ప్రజలను లక్ష్యంగా చేసుకుని రష్యా దాడులు చేస్తోందని, ప్రతి రోజూ రష్యా ఎంతో మంది ప్రాణాలు తీస్తోందని జెలెన్‌స్కీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్యా ఉన్మాద చర్య పట్ల ప్రపంచం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించరాదని, యుద్ధ పరిష్కారం కోసం ఐరోపా, అమెరికా నుంచి ఎన్నో ప్రకటనలు వింటున్నప్పటికీ మాట సాయం సరిపోదని అన్నారు. బలమైన చర్యలు అవసరమని పేర్కొన్నారు. కాగా, రీజినల్ గవర్నల్ ఒలేహ్ హ్రిహోరోవ్ ప్రయాణికుల రైలుపై రష్యా దాడి ఘటనను ధ్రువీకరించారు. వైద్యులు, రెస్క్యూ టీమ్ ఘటనా స్థలి వద్ద సహాయక చర్యలు చేపట్టినట్టు వెల్లడించారు. డ్రోన్ దాడిలో కాలిపోతున్న ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.







# మనిషి రూపంలో ఉన్న మృగం.. కుక్కపిల్లల్ని అతి క్రూరంగా..

మనుషుల్లో మానవత్వం రోజురోజుకు తగ్గుతూపోతోంది. ఓ మనిషి మీద మరో మనిషికి జాలి, దయ ఉండటం లేదు. తోటి మనుషులపైనే కాదు.. మూగ జీవాలపైనా కరుణ లేకుండా పోతోంది. మనుషుల రూపంలో ఉండే కొంతమంది మృగాళ్లు మనసు కలిచి వేసే దారుణాలకు పాల్పడుతున్నారు. తాజాగా, ఓ వ్యక్తి చిన్న చిన్న కుక్క పిల్లల్ని దారుణంగా కర్రతో కొట్టి చంపేశాడు. కుక్క పిల్లల కారణంగా నిద్ర పాడైందని ఈ దారుణానికి ఒడిగట్టాడు.
పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మధ్య ప్రదేశ్‌లోని జబల్ పూర్ జాగ్రతి నగర్‌కు చెందిన గుత్తల్ చక్రబర్తి శనివారం రాత్రి ఇంట్లో నిద్రపోతూ ఉన్నాడు. ఈ నేపథ్యంలోనే 1.30 గంటల ప్రాంతంలో ఇంటి బయట రెండు కుక్క పిల్లలు మొరుగుతూ ఉన్నాయి. వాటి కారణంగా అతడి నిద్ర భంగం అయింది. దీంతో చక్రబర్తికి కోపం వచ్చింది. కర్ర తీసుకుని ఇంటికి బయటకు వచ్చాడు. కుక్క పిల్లలపై దాడి చేశాడు.
విచక్షణా రహితంగా వాటిని కొట్టి చంపేశాడు. ఈ దృశ్యాలు ఇంటి బయట ఉన్న సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఫుటేజీల తాలూకా వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీడియో చూసిన జంతు ప్రేమికులు పెద్ద సంఖ్యలో స్పందించారు. గోహల్‌పూర్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. చక్రబర్తిపై ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# ‘వార్ 2’ ఫలితంపై.. హృతిక్ రోషన్ పోస్ట్



ఎన్టీఆర్, హృతిక్‌రోషన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ‘వార్ 2’. ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో అంచనాలను అందుకోలేకపోయింది. తాజాగా దీనిపై హృతిక్ స్పందించారు. తాను ఈ సినిమా షూటింగ్ మొత్తం చాలా సరదాగా పూర్తి చేశానని చెప్పారు. ఒక నటుడిగా తాను చేయాల్సింది చేశానన్నారు. ‘‘కబీర్ పాత్రను చాలా సరదాగా పూర్తి చేశాను. నాకు ఈ ప్రాజెక్ట్ గురించి పూర్తిగా తెలుసు కాబట్టి నాకు సులభం అనిపించింది. నేను ఎవరికైనా చెప్పేది ఒక్కటే.. దేన్నైనా తేలిగ్గా తీసుకోండి. ఒక నటుడిగా మీ బాధ్యతను మీరు 100 శాతం చేయండి. మీ పని మీరు చేసే ఇంటికి రండి. ఈ సినిమా విషయంలోనూ నేను అదే చేశాను. నేను చేయాల్సింది చేశాను. ఇక దర్శకుడు అయాన్ ముఖర్జీ ఈ సినిమా నన్ను చాలా బాగా చూసుకున్నారు. షూటింగ్ జరిగినన్ని రోజులూ ఆయన ఎనర్జీ చూసి మాలో ఉత్సాహం పెరిగింది. ఎక్కడా రాజీ పడకుండా ప్రతి సన్నివేశాన్ని క్షుణంగా పరిశీలించి రూపొందించారు. ప్రతి సినిమా విజయం సాధిస్తుందనే నమ్మకంతోనే చిత్రీకరిస్తాం. ఈ సన్నివేశాల్లో నటిస్తున్నప్పుడు ఎప్పుడూ నా మనసులో రెండు ఆలోచనలు వస్తుండేవి.. ‘ఇది చాలా సులభం నువ్వు చేయగలవు, ప్రతి సినిమాకూ గాయాలయ్యేలా చిత్రహింసలు పడుతూ ఉండాల్సినంత అవసరం లేదు. రిలాక్స్‌గా పనిచెయ్’ అని నా మనసు చెబుతుండేది. అందుకే దీన్ని సరదాగా పూర్తి చేశాను’’ అని హృతిక్ రోషన్ తన పోస్టులో రాశారు. ఈ సినిమా విడుదలైన తర్వాత హృతిక్ పెట్టిన తొలిపోస్ట్ ఇదే కావడం గమనార్హం.

2019లో విడుదలైన ‘వార్’కు కొనసాగింపుగా అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో ఇది రూపొందింది. ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఎప్పుడెప్పుడు ఓటీటీలో విడుదలవుతుందా అని అందరూ ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అక్టోబర్ 9 నుంచి ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారం కానున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.





# యూట్యూబ్‌లో నేహాశెట్టి ఐటమ్ సాంగ్

కథానాయకుడిగా సుజీత్ దర్శకత్వంలో రూపొందిన గ్యాంగ్‌స్టర్ డ్రామా ‘ఓజీ’. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. అయితే, నిడివి కారణంగా ఇందులో నేహాశెట్టితో తీసిన ఐటమ్ సాంగ్‌ను చిత్ర బృందం తీసేసింది. ప్రేక్షకుల నుంచి ‘ఓజీ’కి మంచి స్పందన రావడంతో ఇటీవల థియేటర్స్‌లో ఆ పాటను జోడించారు. ఇప్పుడు యూట్యూబ్ వేదికగా చిత్ర బృందం ఆ పాటను పంచుకుంది. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందించారు.




## మాస్ జాతర నెక్స్ట్ సాంగ్ రెడీ.. ప్రోమోకి డేట్ ఫిక్స్!

మాస్ మహారాజ రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్ గా దర్శకుడు భాను బోగవరపు తెరకెక్కించిన అవైటెడ్ చిత్రమే “మాస్ జాతర”. మంచి బజ్ లోనే ఉన్న ఈ సినిమా కోసం అభిమానులు చాలా కాలం నుంచి ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఫైనల్ గా ఈ అక్టోబర్ లో రిలీజ్ కి వస్తున్న ఈ సినిమా నుంచి నెక్స్ట్ సాంగ్ కి రంగం సిద్ధం అయ్యింది.

ఇది వరకే వచ్చిన రెండు పాటలు మంచి రెస్పాన్స్ ని అందుకున్నాయి. ఇక మూడో సాంగ్ గా హుడియో హుడియో అంటూ సాగే పాటని శ్రీలీల, రవితేజ మాస్ నెంబర్ గా ఇపుడు అనౌన్స్ చేసారు. ఇక ఈ సాంగ్ తాలూకా ప్రోమో రేపు అక్టోబర్ 6న ఉదయం 11 గంటల 8 నిమిషాలకి రిలీజ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. సంగీత దర్శకుడు భీమ్స్ ఈసారి ఎలాంటి ట్యూన్ ని అందించాడో చూడాలి మరి. ఇక ఈ సినిమా థియేటర్స్ లో ఈ అక్టోబర్ 31న రిలీజ్ కాబోతుంది.

# హిందీ మార్కెట్‌లో కూడా సాలిడ్ నంబర్స్



లేటెస్ట్ గా కన్నడ సినిమా నుంచి వచ్చి పాన్ ఇండియా లెవెల్లో అదరగొడుతున్న చిత్రమే “కాంతార చాప్టర్ 1”. దర్శకుడు,హీరోగా కూడా తానే తెరకెక్కించిన ఈ చిత్రం మంచి టాక్ ని సొంతం చేసుకుని తెలుగు, హిందీ కన్నడ భాషల్లో మంచి వసూళ్లు సాధిస్తుంది. ఇలా హిందీ మార్కెట్ లో కూడా సాలిడ్ నంబర్స్ అందుకుంటున్న ఈ చిత్రం నిన్న శనివారం కూడా మంచి నంబర్స్ రిజిస్టర్ చేసుకుంది. అయితే నిన్న 20 కోట్లకి పైగా నెట్ వసూళ్లు అందుకున్న ఈ చిత్రం ఈ వసూళ్లతో కేవలం హిందీలోనే 50 కోట్ల క్లబ్ లో జాయిన్ అయ్యిపోయింది. ఇక ఈ ఆదివారం కూడా సాలిడ్ వసూళ్లు రానుండగా ఇంకొన్ని రోజుల్లోనే 100 కోట్ల క్లబ్ లో జాయిన్ అయ్యిపోతుంది ఐ చెప్పొచ్చు. ఇక ఈ చిత్రంలో హీరోయిన్ గా రుక్మిణి వసంత్ నటించగా అజనీష్ లోకనాథ్ సంగీతం అందించగా హోంబళే ఫిల్మ్స్ నిర్మాణం వహించారు.

## తన వల్లే ఇలా ఉన్నా: బాబీ డియోల్



సినిమా హీరోలు ప్రేక్షకులను అలరించడం కోసం రిస్కీ స్టంట్స్ చేస్తుంటారు. ఈ క్రమంలో వారికీ గాయాలు కూడా అవుతుంటాయి. ఐతే, వారు గాయాలను లెక్కచేయకుండా చిత్రీకరణలో పాల్గొంటుంటారు. కాగా ఓ సినిమా చిత్రీకరణలో తనకు జరిగిన ప్రమాదం గురించి బాబీ డియోల్ తాజాగా స్పందించారు. ఇంతకీ ఆయన ఏం చెప్పారంటే.. ‘నాకు ఇంకా ఆ గాయం గుర్తుంది. నా తొలి చిత్రం ‘బర్సాత్’ షూటింగ్ సమయంలో నాకు పెద్ద ప్రమాదం జరిగింది. అప్పట్లో నా కెరీర్ ప్రారంభం కాకముందే ముగిసిపోతుందని అందరూ అనుకున్నారు’ అని బాబీ డియోల్ తెలిపారు. బాబీ డియోల్ ఇంకా మాట్లాడుతూ.. ‘అప్పుడు నా సోదరుడు సన్నీ డియోల్ లేకపోతే నేను ఈరోజు ఇలా ఉండేవాడిని కాదు. ఆ సినిమా ఇంగ్లాండ్ షూటింగ్‌లో గుర్రపుస్వారీ చేసే క్రమంలో బలంగా కిందపడిపోయా. అప్పుడు నా కాలు విరిగింది. నా అదృష్టం కొద్దీ అప్పుడు సన్నీ నాతోనే ఉన్నారు. తన భుజాలపై నన్ను మోస్తూ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. వైద్యులు నా కాలు ఇక రాదని చెప్పినా.. రాత్రికి రాత్రే సన్నీ నన్ను లండన్‌లోని ఓ పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లి మెరుగైన వైద్యం చేయించారు. నా కాలు నాకు వచ్చేలా చేశారు’ అంటూ బాబీ డియోల్ ఎమోషనల్ అయ్యారు.



## ప్రత్యేక అనుభూతిని ఇచ్చిందంటున్న మోహన్ లాల్

మలయాళ సూపర్ స్టార్ హీరో మోహన్ లాల్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఆయన నటనకు తెలుగు ప్రేక్షకులు కూడా ఫిదా అయ్యారు. అయితే, మోహన్ లాల్ కి అత్యంత ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వరించిన సంగతి తెలిసిందే. మోహన్‌లాల్‌ను కేరళ ప్రభుత్వం ఘనంగా సన్మానించింది. సీఎం పినరయి విజయన్ సహా పలువురు మంత్రులు, అధికారులు మోహన్‌లాల్‌ను సత్కరించి అభినందించారు.

ఈ సందర్భంగా మోహన్ లాల్ మాట్లాడుతూ.. ‘నేను దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అందుకున్నప్పుడు, నాకు చాలా విషయాలు గుర్తుకు వచ్చాయి. గతంలో ఈ అవార్డుకి ఎంపికైన వారితో పాటు, ఇండియన్ సినిమాకు దాదాసాహెబ్ ఫాల్కే సేవలు కూడా నాకు గుర్తుకు వచ్చాయి. ఈ అవార్డు నాకో ప్రత్యేక అనుభూతిని ఇచ్చింది. 48 ఏళ్ల క్రితం సినిమా గురించి నాకేమీ తెలియదు. నేను, మరికొందరు స్నేహితులు కలిసి ఓ చిన్న సినిమా తీయాలనుకుంటే.. నా ఫొటోలు దర్శకులు ఫాజిల్ దృష్టికి వెళ్లాయి. అలా నాకు ‘మంజిల్ విరింజ పూవు’లో అవకాశం వచ్చి.. ఈ స్థాయికి వచ్చాను.’ అని మోహన్ లాల్ తెలిపారు.

## దీపిక ప్లేస్ రుక్మిణీ వసంత్ రిప్లేస్ చేయగలదా?

హీరోయిన్ దీపికా పదుకొణే.. ‘కల్కి 2898 ఎ.డి.’ నుంచి తప్పకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆమె స్థానంలో ఎవ్వర్ని తీసుకుంటారో అని ఫ్యాన్స్ లో చర్చ మొదలైంది. ప్రస్తుతం సాయి పల్లవి పేరు బాగా వినిపిస్తోంది. కానీ, ఈ వార్తలో వాస్తవం లేదని తెలుస్తోంది. ఐతే, ‘కల్కి’ సీక్వెల్ లో దీపికా స్థానాన్ని రుక్మిణీ వసంత్ తో భర్తీ చేయిస్తే బాగుంటుందని నాగ అశ్విన్ ఫీల్ అవుతున్నారట. ‘కాంతార: చాప్టర్ 1’ సినిమాలో తన సహజమైన నటనతో సినీప్రియుల మదిని దోచుకుంది రుక్మిణీ వసంత్. కాబట్టి, దీపిక పదుకోన్ స్థానాన్ని రుక్మిణీ వసంత్ భర్తీ చేయగలదు. ఐతే, మరోవైపు మాత్రం ఈ సినిమాలో హీరోయిన్ కోసం అనుష్క, నయనతార, అలియా భట్ లాంటి పేర్లు కూడా బాగా వినిపిస్తున్నాయి. మరి చివరకు ఏ హీరోయిన్ ఫైనల్ అవుతుందో చూడాలి. ‘కల్కి సీక్వెల్’కు ‘కర్ణ 3102 బీసీ’ అనే టైటిల్‌ను ఖరారు చేస్తున్నారని టాక్. పైగా ఈ సీక్వెల్ లో పురాణాల లెంగ్త్ ఎక్కువగా ఉంటుందట. ఎలాగూ కల్కి ఎండింగ్ ను కూడా కర్ణుడు పాత్ర పై ముగించారు కాబట్టి, కల్కి సీక్వెల్ మొత్తం కర్ణ పాత్ర చుట్టూ తిరుగుతందనే అనుకోవాలి.



Printed Published and Owned by RAJESH BOLLEPAKA Printed at Amulya Publications and Printers Graphics.H.No:2-19/1 Thatikayala Dharmasagar, Hanmakonda.506151 and Published at H.No:2-19/1, Thatikayala, Dharmasagar, Hanmakonda 506151 Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710. Contact:9493669669 Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in